## సాంకేతిక వినియోగంతో అధిక దిగుబడులు

**విశాలాంధ్ర -జీలుగుమిల్లి :** వర్జీనియా పొగాకులో సాంకేతిక వినియోగంతో అధిక దిగుబడులు సాధించవచ్చని సిటీఆర్ఐ హెడ్ డాక్టరు వైవి సుబ్బయ్య సూచించారు. బుధవారం జీలుగు మిల్లిలో సిటీఆర్ఐ వద్ద ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలో భాగంగా రైతులకు ప్రో ట్రేలు, మీడియా ప్రెస్సింగ్ కిట్టులు ఉచితంగా పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగులో అధిక దిగుబడికి ఉత్తమ నాణ్యతకు పాటించవలసిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో టీ. రమేష్, ఎ. ప్రభు, జి. శ్రీనివాసరావు, సుధాకర్ బాబు, అన్నపూర్ణ, దుర్గారావు , శ్రీనివాసరావు, వీరభద్రరావు ,ఏసురత్నం, మరియు రైతులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర
## ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

## గోదావరి క్రీడా సంబరాలకు సన్నద్ధం కావాలి-జాయింట్ కలెక్టర్

**విశాలాంధ్ర -భీమవరం:** జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించే గోదావరి క్రీడా సంబరాల ఏర్పాట్లపై డిఆర్ఓ, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో గూగుల్ మీట్ ద్వారా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గోవాలన్నారు. ఈ క్రీడ పోటీల్లో పాల్గొనేందుకు 3,300 మంది అధికారులు, ఉద్యోగులు నమోదు చేసుకున్నారన్నారు. క్రికెట్, క్యారమ్స్, టెన్నిస్ విభాగాల్లో ఆడేందుకు ఎక్కువ మంది ఉద్యోగులు ఆసక్తి చూపారన్నారు. డివిజనల్ స్థాయిలో క్రీడా పోటీలకు క్రీడ మైదానాలను, సంబంధిత సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు. వివిధ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు టీముల ఎంపిక ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పోటీలు సజావుగా జరిగేందుకు సమన్వయంతో పనిచేయాలని జెసి అధికారులను కోరారు.

# రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దేగా ప్రభాకర్, సీపీఐ ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల కార్యదర్శులు మన్నవ కృష్ణ చైతన్య, కోనాల భీమారావు డిమాండ్

ఏలూరులో

**విశాలాంధ్ర-ఏలూరు:** ధాన్యం,మొక్కజొన్న,పత్తి పంటలను మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని, భూమి లేని కౌలు రైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు ఇవ్వాలని, ధరలు పడిపోయి నష్టపోతున్న అరటి, నిమ్మ, బత్తాయి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఏలూరు ఏరియా సమితి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దేగా ప్రభాకర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని, అందుకుగాను 6 కోట్ల 70లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట్ర ప్రభు త్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. కనీసం గోనె సంచులను రైతాంగానికి అందించడంలో విఫలమవుతున్నదన్నారు. తేమ శాతం పేరుతోనూ, ధాన్యం రంగు మారిందని, తాలు,తప్పలు ఉన్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక కొర్రీలు పెడుతున్నారని అన్నారు. కనీసం పంటను ఆరబెట్టుకోవడానికి, తడవకుండా కాపాడు కోవడానికి పట్టాలు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు విషయంలో పీయం యాప్, సీఎం యాప్‌ల పేరుతో అనేక ఇబ్బందులు పెడుతున్నారని తక్షణమే ఇటువంటి రైతాంగ వ్యతిరేక విధానాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఈ ఏడాది 11.20 లక్షల ఎకరాల్లో పత్తి పండించారని, ఖరీఫ్ ప్రారంభం నుండే పత్తి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వల్ల 3 లేక 4 క్వింటాళ్ళకు మించి దిగుబడి రాలేదని, వచ్చిన దిగుబడి కూడా రంగు మారడంతో నాణ్యత లేదని సీసీఐ కొనుగోలు కేంద్రాలు అనేక కొర్రీలు పెట్టి ప్రైవేటు వ్యాపారస్తులుకు అమ్ముకునే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. వ్యవసాయ, ఉద్యానవన పంటలతోపాటు ఆక్వా రైతుల పరిస్థితి కూడా దయనీయంగా మారి ఎగుమతి, దిగు మతి విధానాలు స్వదేశీ రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని,దేశ రైతాంగానికి నష్టంచేసే విధానాల్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని విమర్శించారు.

సీపీఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ధాన్యం, మొక్కజొన్న, పత్తి తదితర పంటలకు కొనుగోలు నిబంధనలు సడలించి, మద్దతు ధరలకే కొనుగోలు చేయాలని, అరటి రైతులకు న్యాయం చేయాలని, ఉల్లి పంట రైతులకు హెక్టారుకు రూ.50 వేలు ఇస్తామని, భూమిలేని ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందజేస్తామని ప్రభుత్వం ఇచ్చిన అనేక వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, సహాయ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మి ఇందిర, ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, కొండేటి బేబీ, కొల్లూరి సుధారాణి, బళ్ల కనక దుర్గా రావు, గొర్లి స్వాతి, కొండేటి రాంబాబు, కౌన్సిల్ సభ్యులు భజంత్రీ శ్రీను, ఎంఎ హకీమ్, వీరమల్లు దత్తాత్రేయ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, షరీఫ్, నరేష్, వినోద్ ఉప్పులూరి లక్ష్మీ, భవాని,మేరీ, కొండేటి మేరీ, కేశవరావు, మరకాల సందీప్, సన్నీ, బేతా శంకర్, పళ్లెం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో

**భీమవరం :** కనీస మద్దతు ధర చెల్లించి ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కారం కోరుతూ సీపీఐ, ఏపీ రైతు సంఘం రాష్ట్ర వ్యాపిత పిలుపుమేరకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్ వద్ద బుధవారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులు మిల్లర్లు చేస్తున్న మోసంతో బస్తాకు రైతు నాలుగైదొందల రూపాయలు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏభై లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని, ఆరు లక్షల డెబ్బై వేల కోట్ల సంచులు, బరకాలు సిద్ధం చేశామన్న సర్కారు ప్రకటన క్షేత్ర స్థాయిలో జరగడంలేదని విమర్శించారు. రైతులకు, కౌలు రైతులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తామన్న పెట్టుబడి ఎవరికి అందలేదని ఆయన గుర్తు చేశారు. మొక్కజొన్న, పత్తి, అరటి,నిమ్మ, బత్తాయి వ్యవసాయ, ఉద్యాన తదితర అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర చెల్లించాలని, అన్నదాత సుఖీభవ పథకం అమలుచేసి కౌలు రైతులను ఆదుకొని బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇవ్వాలని కోనాల డిమాండ్ చేశారు. అనంతరం అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్ సూపర్ వైజర్ కఠారి పెద్దిరాజు కు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని నాయకులు అందచేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వి.ఆనంద్, సహాయ కార్యదర్శి సనపల శ్రీనివాసరావు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, కలిశెట్టి వెంకట్రావు, ఎం.సీతారాంప్రసాద్, సికిలే పుష్పకుమారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోన గొల్లయ్య, మల్లుల శ్రీనివాసరావు, నేతేటి శ్రీనివాసరావు, పాలా త్రిమూర్తులు, పోతుల యాకోబు, మల్లాటి వెంకన్న, కోరుకొండ బాబి, చిత్రాడ నాగేశ్వరరావు, యర్రంశెట్టి శాంతమణి, కొటాల ఆశీర్వాదం, కొటాల సుందర్రావు, పెదపోలు అబ్రహాం, సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

**వేలేరుపాడు :** ఆరు గాలం కష్టించి అనేక ఒడిదుడుకులకు తట్టుకొని పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేయాలని డిమాండ్ చేసూ సీపీఐ నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలన్నారు. భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. నిబంధనలు సడలించి పంటలను మద్దతు ధరలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలని, భూమిలేని కౌలు రైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతోపాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ, ఉద్యాన తదితర అన్నిరకాల పథకాలు అమలు చేయాలని, మొంథా తుఫాను, అధిక వర్షాలు, వరదలు, కరువు వలన పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీని చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎండి మునీర్, రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము, స్థానిక నాయకులు బంధం అర్జున్, మడివి కామయ్య, బుడిబుట్టి జానుబాబు, మేడ శ్రీనివాసరావు, మడకం దుర్గారావు, కరక ముత్యాలు, కంగాల గంగరాజు, సోయం చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడు

చింతలపూడి

బుట్టాయిగూడెం

**చింతలపూడి:** చింతలపూడి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి తుర్లపాటి బాబు మాట్లాడుతూ నిబంధనలు సడలించి ధాన్యం,మొక్కజొన్న,పత్తి పంటలను మద్దతు ధరలకు అదనంగా రాష్ట్రప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలని అన్నారు. భూమి లేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు,వ్యవసాయ,ఉద్యాన తదితర అన్నిరకాల పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో ధరలు పడిపోయి నష్ట పోతున్న అరటి, నిమ్మ, బత్తాయి రైతులను ఆదుకోవాలని మొంథా తుపాను, అధిక వర్షాలు,వరదలు మరియు కరువు వలన పంటలు దెబ్బతిని నష్టపోయినరైతులకు,కౌలురైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీని చెల్లించాలని అన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లారి సోమశేఖర్ మాట్లాడుతూ రైతులు పండించిన పామాయిల్ టన్నుకు తెలంగాణకు ఆంధ్రకు 1400 రూపాయలు వ్యత్యాసం ఉంది కానీ నవభారత్ వారు తెలంగాణ రేటు చొప్పున 1400 రూపాయలు కలిపి రైతుల దగ్గర కొంటున్నారని తెలిపారు. కానీ గోద్రేజ్ వాళ్ళు ఆ ధర చెల్లించటం లేదని, దీనివల్ల రైతులు టన్నుకు 1400 రూపాయలు నష్టపోతున్నారని, వెంటనే గోద్రేజ్ వారు కూడా తెలంగాణ రేటు ఇచ్చి కొనే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య, సీపీఐ మండల కమిటీ సభ్యులు ఎస్కే కాలేషా, ఎం. అలెగ్జాండర్,మాణిక్యాలరావు, మోర్తా అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

**బుట్టాయిగూడెం:** రాష్ట్రంలో వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,ఎరువులపై సబ్సిడీ ఇవ్వాలని,రైతులకు కావలసిన ఎరువులను అందుబాటులో ఉంచాలని సీపీఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక తహసిల్దార్ టివి.చలపతిరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి చోడెం దుర్గ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు వ్యవసాయం చేయడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. రైతే రాజని నినదించిన ఈ ప్రభుత్వం,రైతులు గగ్గోలు పెట్టేలాగా చేస్తుందని ఎద్దేవా చేశారు. ఒకపక్క తుఫానులతో,మరో పక్క గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బేతి కిషోర్,తేలం మునేశ్వరరావు, కురుసం రవీంద్ర,చోడెం గణేష్,బుద్దుల ముత్యాలమ్మ,చోడెం రమణ, బత్తిన సింగారమ్మ, అప్పలస్వామి,మంగ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలి : ఏఐటీయూసీ

**విశాలాంధ్ర -భీమవరం:** మానవ హక్కుల దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు తమ హక్కులను కాపాడుకోడానికి పెను ఉద్యమాలు నిర్మించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వర రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వి.ఆనంద్ పిలుపునిచ్చారు. సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవాన్ని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు భీమవరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికులు హక్కులు కోల్పోతున్నారని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలేదని, అదనపు పని గంటల పేరుతో కార్మికులను అణగదొక్కుతున్నారని నాయకులు విమర్శించారు. ఐక్యరాజ్య సమితి ప్రకటించిన మానవ హక్కులపై డిక్లరేషన్ స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణ మరిన్ని పోరాటాలు చేయాలని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో నీలాపు శ్రీను, రమణ, దుర్గారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం

**విశాలాంధ్ర - కొయ్యలగూడెం :** గ్రామీణ ప్రాంతాలలో ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో నూతన రహదారులు నిర్మిస్తున్నదని పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మండలంలో బయ్యన గూడెం గ్రామం నుండి సరిపల్లి, వంక బొత్తప్ప గూడెం, కిచ్చప్ప గూడెం, దిప్పకాయలపాడు, మంగపతి దేవి పేట, బోడిగూడెం, బర్కట్ నగరం, గ్రామాల నుండి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం రేగులగుంట గ్రామం వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి నూతన నిర్మాణ పనులకు చిర్రి బాలరాజు బుధవారం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు మూడు కోట్ల రూపాయలతో ఈ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో రహదారుల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గడ్డమణుగు.రవి కుమార్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట రవి, టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, మద్దు తేజ, పాదం కృష్ణ, దుగ్గిన శ్రీనివాస్, పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, బయ్యనగూడెం సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి, సోషల్ మీడియా కన్వీనర్ వామిశెట్టి మధు, మాదేపల్లి శ్రీనివాస్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటు సారా వ్యాపారం వదిలేసిన కుటుంబాలకు రుణాలు మంజూరు

### ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడి

**విశాలాంధ్ర-లింగపాలెం:** నాటుసారా వ్యాపారం చేసి ఆ వ్యాపారాన్ని వదిలేసిన కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించే నిమిత్తం చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఉపాధి కల్పనపై లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ చింతలపూడి ఎక్సైజ్ శాఖ పరిధిలో 42 కుటుంబాలకు చెందిన వారు నాటు సారా వ్యాపారం చేసి దాన్ని వదిలేసారని అన్నారు. వీరికి ప్రభుత్వం ద్వారా శ్రీనిధి రుణాలు మంజూరు చేయించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.శ్రీనిధి నిధులతో వివిధ వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.ఆదయాలు వచ్చే అనేక వ్యాపారాలు ఉన్నాయని వీటిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కేఎన్వి.ప్రభుకుమార్, ఏఈఎస్.పాండు రంగారావు, చింతలపూడి ఎక్సైజ్ శాఖ సిఐ అశోక్, డిఆర్డిఏ ఏపీడి అనిత, లింకపాలెం ఎంపీడీవో వాణి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల దొంగల ముఠా అరెస్ట్ : ఎస్పీ కిషోర్

### రూ.35 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం

**విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు :** గత కొంతకాలంగా తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో ఎంతో చాకచక్యంగా చోరీలు చేస్తూ బంగారు ఆభరణాలను కొల్లగొడుతున్న నలుగురు దొంగల ముఠాను ద్వారకా తిరుమల పోలీసులు ఎంతో చాకచక్యంగా అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి రూ.35 లక్షలు విలువ చేసే 184.37 గ్రాముల బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనాలు, నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఏలూరులోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పి ఎన్. సూర్య చంద్రరావుతో కలిసి ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ వివరాలు వెల్లడించారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని డాంగే నగర్‌కు చెందిన పోలవరపు నాగ దుర్గాప్రసాద్, తాడేపల్లిగూడెం పట్టణంలోని వీవర్స్ కాలనీకి చెందిన యర్రసాని లక్ష్మణ్, ఇదే పట్టణంలోని రామారావు పేటకు చెందిన గుత్తుల రవికుమార్ గత కొంతకాలంగా చోరీలకు పాల్పడుతూ ఉన్నారు. వీరందరిపై తెలుగు రాష్ట్రాల్లోని అనేక పోలీస్ స్టేషన్లో పదుల సంఖ్యలో చోరీ కేసులు, గంజాయి కేసులు నమోదయ్యాయి. వీరంతా చోరీలు చేసిన ఆభరణాలను ఏలూరులోని తంగెళ్ళమూడి ప్రాంతానికి చెందిన విశాఖ వసంత వద్ద ఉంచి తదనంతరం ఆమె ద్వారా వాటిని విక్రయించి సొమ్ము చేసుకుని జల్సాలు చేసేవారు. ఈ తరుణంలో ద్వారక తిరుమల గ్రామానికి చెందిన కనిగొల్ల లక్ష్మీ కాశీ విశ్వనాథం అశ్వరావుపేటలోని తన చెల్లెలు ఇంటికి వెళ్లగా ఈ ఏడాది నవంబర్ 2వ తేదీన కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అతని ఇంటిలోకి చొరబడి ఇంట్లో ఉన్న రూ.1,70,000 నగదు, రెండు కాసుల బంగారు ఆభరణాలు అపహరించారు. అదే రోజు ద్వారకాతిరుమల గ్రామంలోని పోలుబోయిన లక్ష్మయ్య అనే వ్యక్తి ఇంట్లోకి కూడా దొంగలు చొరబడి బీరువాలో ఉన్న సుమారు 7 కాసుల బంగారు ఆభరణాలను అపహరించి పరారయ్యారు. దీంతో కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ద్వారకా తిరుమల పోలీసులు ఏలూరు డీఎస్పి డి. శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో భీమడోలు సిఐ యుజె.విల్సన్ ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే తెలుగు రాష్ట్రాల్లో కలియ తిరుగుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పాత నేరస్తుల కదలికలతో పాటు అనుమానితుల వివరాలను సేకరించి అత్యధిక సాంకేతికతను వినియోగించి పైన పేర్కొన్న నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.35 లక్షల రూపాయలు విలువ కలిగిన బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇదే కేసులో ముద్దాయిలైన దత్తు నవీన్, గొల్లపల్లి సాయికిరణ్, పొందుగల అరవింద్ లను ఈ ఏడాది నవంబర్ 11వ తేదీన అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచి లక్షల విలువచేసే బంగారు ఆభరణాలు రికవరీ చేసినందుకుగాను భీమడోలు సిఐ యుజె.విల్సన్, ద్వారకా తిరుమల ఎస్ఐ టి.సుధీర్, సిబ్బంది లక్ష్మీనారాయణ, శివకృష్ణ, వెంకటేశ్వరరావు, జయప్రకాష్ బాబులను ఎస్పీ శివ కిషోర్ అభినందించారు.

## కూటమి పాలనలో ఎన్నో విజయాలు

- రూ.1.54. కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు : రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

**విశాలాంధ్ర నూజివీడు/ ముసునూరు:** నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో సీసీ రోడ్లు, యాదవులు కమ్యూనిటీ హాల్ , గుల్లపూడి గ్రామంలో సీసీ రోడ్లుకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శంకు స్థాపనలు చేశారు. ముసునూరులో రూ.43.లక్షలతో సిసి రోడ్లు శంకుస్థాపన, యాదవులు కమ్యూనిటీ హాలులో రూ.20 లక్షలతో శంకుస్థాపన, గుళ్లపాడు గ్రామంలో జల్జీవన్ మిషన్ రూ.59లక్షలతో, సుమారు రూ.32లక్షలతో సీసీ రోడ్లకు కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రజలతో మంత్రి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం లో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రఘు, దేలారం, గణేష్, ప్రసాద్, కూటమి నాయకులు,డివిజనల్ అధికారులు తహశీల్దారు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులపై దాడుల పట్ల పోలీసుల నిర్లక్ష్య ధోరణి తగదు

**విశాలాంధ్ర - బుట్టాయగూడెం:** ఏజెన్సీలో గిరిజనులపై దాడుల పట్ల పోలీసుల నిర్లక్ష్య వైఖరి పై సిపిఐ మండల కార్యదర్శి చోడెం దుర్గ అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులుకు బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గిరిజన, మహిళా సమాఖ్య, వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకులు మాట్లాడుతూ గిరిజనేతర్లు వివిధ సందర్భాలలో గిరిజనులపై దాడులు చేస్తూ, అవమానకర రీతిలో మాట్లాడిన సంఘటనలపై చేసిన ఫిర్యాదులను పోలీసులు పట్టించుకోవడంలేదన్నారు. తిరిగి గిరిజనులపై కేసులు పెట్టి, అరెస్టు చేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. తాజాగా గిరిజనులపై దుర్భాషలాడుతూ, దాడి చేసిన వ్యక్తి పై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురసం రవీంద్ర, చోడెం గణేష్, బుద్దుల ముత్యాలమ్మ,తెల్లం మునేశ్వరరావు, సిహెచ్ రమణ, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ప్రశాంతంగా ఏపీ టెట్ 2025 పరీక్షలు

### జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**విశాలాంధ్ర -భీమవరం:** జిల్లాలో ప్రారంభమైన ఎపిటెట్ పరీక్షలు సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం భీమవరం విష్ణు కాలేజీలోని టెట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో ఏపీ టెట్ 2025 పరీక్షలు ముందుగా ప్రకటించిన విధంగా బుధవారం నుండి ప్రారంభమయ్యాయని, భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం కేంద్రాల్లోని 8 సెంటర్లలో 12,985 మంది అభ్యర్థులు టెట్ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. నేడు బుధవారం నుండి ఈ నెల 21 వ తేదీ వరకు టెట్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈనెల 21వ తేదీ వరకు 12,985 మంది అభ్యర్థులు జిల్లాలో ఏర్పాటు చేసిన 8 సెంటర్ లలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఎడ్యుకేషన్, పోలీస్, రెవిన్యూ శాఖలు చర్యలు తీసుకున్నదని జెసి తెలిపారు.

## ప్రతి పౌరుడికి జీవించే హక్కు ఉంది : జడ్జి ప్రియదర్శిని

**విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు :** సమాజంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో ప్రతి పౌరుడు జీవించే హక్కును కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రెండవ జిల్లా జడ్జి యు.ఇందిరా ప్రియదర్శిని అన్నారు. జాతీయ న్యాయసేవాధి కార సంస్థ ఆదేశాలు మేరకు బుధవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణం నుండి "వన్-కే వాక్" ర్యాలీని జడ్జి ప్రియదర్శిని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ ప్రతి మనిషి స్వతంత్రంగా జీవించి, తన మనుగడను కాపాడు కోవడానికి హక్కులు సహకరిస్తాయని తెలిపారు. సమాజంలో వివక్షత లేకుండా అందరూ సమానంగా జీవించాలనే ఉద్దేశంతో ఐక్య రాజ్యసమితి పారిస్ వేదికగా 1948 డిసెంబరు 10వ తేదీన సభ్య దేశాలు సమ్మతితో ఈ హక్కుల ఒప్పందం జరిగిందన్నారు. ప్రతి మనిషి సమాజంలో గౌరవంగా జీవించే హక్కును కలిగి ఉండాలని అలాంటి హక్కులకు భంగం కలిగినప్పుడు మానవ హక్కుల కమిటీని కాని న్యాయ సేవాధికార సంస్థలు గాని సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడవ అదనపు జిల్లా జడ్జి వై.శ్రీనివాసరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బులికృష్ణ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి పి.యస్. వి.బి.కృష్ణసాయి తేజ, ఇతర న్యాయ మూర్తులు, లోక్ అదాలత్ సభ్యులు ఎ.విజయ కుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు కోనె సీతారాం, ఎజిపి గెల్లా శ్రీనివాసరావు, ఇతర న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి రమాదేవి, క్రాఫ్ ఎన్జీవో వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**విశాలాంధ్ర - జీలుగుమిల్లి :** మహిళల ఆర్థిక స్థిరత్వం, స్వయం ఉపాధి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బుధవారం కామయ్యపాలెం గ్రామంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఉన్నతి పథకం ద్వారా ఏర్పాటుచేసిన ఎగ్ కోర్టు వ్యాపార సముదాయాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో స్వయం సహాయక సమూహాలు, మహిళా శక్తి కరణ ఉపాధి అవకాశాలు విస్తరణ కోసం ఇలాంటి పథకాలు మరింత బలంగా అమలు చేయనున్నట్టు తెలిపారు. ఆముదాలపల్లి నాగ తులసి, కుమార్ కుటుంబానికి ప్రభుత్వం అందించిన ఈ పథకంతో వ ృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, గ్రామ అధ్యక్షులు బందారు అనిల్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మానవ హక్కులను గౌరవించాలి

**విశాలాంధ్ర-వీరవాసరం:** స్వేచ్ఛ సమానత్వం న్యాయం మానవ హక్కుల పునాదులని, ప్రతీ ఒక్కరూ మానవ హక్కులను గౌరవించాలని భీమవరం సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధారాణి అన్నారు. జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక గ్రామ సచివాలయం-1 లో న్యాయ అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 1948 డిసెంబరు 10న మానవ హక్కులపై సార్వత్రిక ప్రకటనను స్వీకరించడం, ప్రకటించడం జరిగిందని, 1950 డిసెంబరు 10 నుండి మనదేశంలో మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. మానవ హక్కులకు భంగం కలిగితే జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను సంప్రదించ వచ్చని సూచించారు. డిసెంబర్ 13న భీమవరం అన్ని కోర్టుల ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, పెండింగ్ లో వున్న అన్ని సివిల్ కేసులు, రాజీకాదగ్గ క్రిమినల్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కేసులు, వివాహ సంబంధ తగవులు, ప్రాంశరీ నోటు బాకీ కేసులు,మనోవర్తి, గృహహింస కేసులు, తదితర కేసులన్నీ ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడిఓ కె.వైభవతి, సర్పంచ్ చికిలే మంగతాయారు, ఎస్ఐ ఎం.రామ్ కుమార్, కార్యదర్శి కె.లక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి యోహాను (న్యూటన్), ప్యానల్ న్యాయవాది పి.అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల అమ్మకాలు ఈ.పాస్ ద్వారా చేయాలి

**విశాలాంధ్ర - తాళ్లపూడి :** తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో డీసీఎం.ఎస్ ఎరువుల దుకాణాన్ని కొవ్వూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సి.ఎచ్. శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఎరువుల అమ్మకాలు ఈ.పాస్ ద్వారా జరుపవలసిందిగా, రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. రబీ సీజన్ కు సంబంధించి రైతులకు సకాలం లో ఎరువులు సరఫరా చేయుటకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు, రైతులు ఎరువుల కొరకు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల వ్యవసాయాధికారి జి.రుచిత పాల్గొన్నారు. విత్తనాలకు బిల్లులు, పురుగు మందులు ఈ పాస్ ద్వారా, నాణ్యమైన ప్రోడక్టు అమ్మాలని గజ్జరంలో జరిగిన డీలర్ల సమావేశంలో ఆదేశించారు.

# విశాలాంధ్ర
## తూర్పుగోదావరి జిల్లా

## త్వరలో ప్రారంభం కానున్న పాత సర్వీసులు

**విశాలాంధ్ర - తాళ్లపూడి:** కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలం మీదుగా ఒకప్పుడు నడిచే కొన్ని బస్ సర్వీసులను త్వరలో ప్రారంభిస్తామని, ఆర్టీసీ డిపోకు అదనపు బస్సులు రావలసి ఉందని కొవ్వూరు డిపో యే.డి.సి సూర్య చంద్రరావు పేర్కొన్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నదేవరపేట, రాగోల పల్లి, టి.మెట్ట, ద్వారకతిరుమల, చిన్నాయ గూడెం రూట్లలో బస్ సర్వీస్‌లు పున రుద్ధించ మని అదేశించారని ఈ మేరకు తమ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. తాళ్లపూడి వచ్చిన ఆయన మీడియా అడిగిన సమస్యలపై స్పందించారు.

## సమాజ నిర్మాణంలో మహిళలు భాగస్వాములు కావాలి

### జిజియు జాతీయ స్థాయి సదస్సులో వీసీ డాక్టర్ యు.చంద్రశేఖర్

**విశాలాంధ్ర - రాజానగరం :** సాంకేతికత పట్ల మహిళల సంసిద్ధత స్థాయి పెరగాలని, ఆ దిశగా ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని సమాజ నిర్మాణంలో మహిళలు భాగస్వాములు కావాలని గోదావరి గ్లోబల్ యూని వర్సిటీ(జిజియు) ఉపకులపతి డాక్టర్ యు. చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో వర్సిటీ ఆంధ్ర శక్తి ఆధ్వర్యంలో "ల్యాబ్ టు ల్యాండ్" అనే అంశంపై మంగళవారం జరిగిన జాతీయ స్థాయి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన వర్సిటీ పరిశోధనాభివ ృద్ధి డైరెక్టర్ డాక్టర్ ఆర్‌ఎస్ రాజు మాట్లాడుతూ, ఏ దేశంలో మహిళలు విద్యావంతులై అభివ ృద్ధి చెందుతారో ఆ దేశం ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు.మరో అతిథిగా హాజరైన బెనారస్ హిందూ యూనివర్సిటీ ఐఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రామనాథన్, అమ ృత విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ మ ృత్యుంజయ గుహ, అమ ృత విద్యాపీఠానికి చెందిన డాక్టర్ మ ృత్యుంజయ పాల్గొని, ఆధునిక సాంకేతికత విద్యా వ్యవస్థపై చూపుతున్న ప్రభావాన్ని వివరించారు. భారతీయ జ్ఞాన పరంపర, ఆధ్యాత్మికత వంటి అంశాలపై విశ్లేషణ చేశారు.కార్యక్రమంలో జిజియు ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.వి.బి. రాజు, రిజిస్ట్రార్ డాక్టర్ పిఎంఎంఎస్. శర్మ, డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, శక్తి సభ్యులు శారా, సుజాత, శ్రీదేవి, జ్యోతిర్మయి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యతను బలపరచడమే లక్ష్యం

**విశాలాంధ్ర - రాజానగరం :** మన మాతృ భాషతో పాటు గా భారత దేశ వివిధ భాషలను ప్రోత్సహించడం, జాతీయ ఐక్యతను బలపరచడమే తమ లక్ష్యమని జిజియు,స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ డాక్టర్ కె.వల్లీ మాధవి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి.ఎంఎంఎస్ శర్మ అన్నారు. మండలంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రాంగణంలోని స్కూల్ ఆఫ్ సైన్సెస్‌లో బహుభాషా ఉపన్యాస పోటీలను బుధవారం నిర్వహించి,విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ భాషల పట్ల మమకారాన్ని పెంపొందించడం, భాషల వైవిధ్యాన్ని అభినందించడం తమ సంస్థ ఉద్దేశ్యమన్నారు. పోటీలకు మొత్తం 31 మంది విద్యార్థులు పాల్గొనగా మాత ృభాషకు భిన్నంగా తమిళం, బెంగాలి,ఒడియా, మలయాళం, మరాఠీ, అస్సామీ, కన్నడ వంటి భారతీయ భాషల్లో సంభాషణలను, సాహిత్యం, బహుభాషా నేర్పు వంటి అంశాలపై సమగ్రమైన ప్రసంగాలతో అందర్నీ ఆకట్టుకున్నారన్నారు. తమ సంస్థ ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ శిరీష సంఘమిత్ర, డీన్ ఇంచార్జి కావ్య సంతోషి, పోటీలలో న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారని తెలిపారు.

## మన డబ్బులు మన లెక్కలుపై అవగాహన

**విశాలాంధ్ర - సీతానగరం :** డ్వాక్రా మహిళల స్వయం సహాయక సంఘాలలో ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకతను పెంచడానికి మన డబ్బులు మన లెక్కలు ఎంతో దోహదపడుతుందని జిల్లా గ్రామీణాభివ ృద్ధి సంస్థాగత నిర్మాణం డిపిఎం సంపత్ అన్నారు. మండల కేంద్రమైన సీతానగరం లోని మండల సమాఖ్య స్త్రీ శక్తి భవనంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కందికట్ల అరుణకుమారి ఆధ్వర్యంలో మన డబ్బులు మన లెక్కలు అనే అంశంపై 59 గ్రామ సంఘం సహాయకులకు బుధవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐబి డిపిఎం సంపత్ మాట్లాడుతూ మొబైల్ అప్లికేషన్ ద్వారా సభ్యులు తమ బ్యాంకు వివరాలు, ఆర్థిక కార్యకలాపాలను సులభంగా పర్యవేక్షించవచ్చు న్నారు.ఆర్థిక లావాదేవీల విషయంలో ఏమైనా పొరపాట్లు ఉంటే గ్రీవెన్స్ ద్వారా సభ్యురాలు ఫిర్యాదు నమోదు చేయవచ్చు న్నారు.ప్రతీ సంఘ సభ్యురాలు మొబైల్ ఫోన్‌లో యాప్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు.సంస్థాగత నిర్మాణం ఏపిఎం శ్రీనుబాబు, మండల ఏపిఎం ఎండి జిలానీ మాట్లాడుతూ శిక్షణ తరగతులను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు హరిబాబు, వెంకటలక్ష్మి, దార లక్ష్మి, గ్రామ సంఘం సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 12న టిడిపి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

**విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో ఈ నెల 12వ తేదీన స్థానిక భారీ మార్కెట్ సెంటర్ లో ఉన్న ఎంఎస్ఆర్ గ్రౌండ్స్ లో భారీ ఎత్తున క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్టు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ వెల్లడించారు. ప్రతీ ఏటా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదిరెడ్డి కుటుంబం సహకారంతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి జరిగే వేడుకలకు సిటీ నియోజకవర్గంలోని 42 డివిజన్ కమిటీలు, సభ్యులు, క్రైస్తవులు తరలి రావాలని విజ్ఞప్తి చేసారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితర టీడీపీ ముఖ్య నాయకులతో పాటు దైవజనులు కూడా పాల్గొంటారని వివరించారు.

## వైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం

**విశాలాంధ్ర బి-నల్లజర్ల :** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ప్రకాశరావు పాలెం వైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం మానవ హక్కులకు పునాదులని, ప్రతీ ఒక్కరూ మానవ హక్కులను గౌరవించాలని వైజ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అరవింద కుమార్ అన్నారు. బుధవారం మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు మానవ హక్కుల పరిరక్షణకు, కృషి చేస్తామని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మానవ హక్కులకు భంగం కలిగితే జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ను, పోలీసులను ఆశ్రయించవచ్చని అన్నారు. 1950 డిసెంబరు 10 నుండి మనదేశంలో మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ప్రతి ఒక్కరూ మానవ హక్కులను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే ప్రభుత్వ పతనం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు
- భూమిలేని కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి రేఖ భాస్కరావు
- రైతుల సమస్యలపై వ్యవసాయ మార్కెట్ వద్ద సీపీఐ నిరసన

**విశాలాంధ్ర-రాజమండ్రి :** ఖరీఫ్ సీజన్ లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని,అందుకు గాను 6 కోట్ల70లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నదని, కనీసం గోనె సంచులను రైతాంగానికి అందించడంలో తీవ్రంగా విఫలమవు తున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు పేర్కొన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతుల సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మధు మాట్లాడుతూ తేమ శాతం పేరుతోనూ,ధాన్యం రంగు మారిందని, తాలు, తప్పలు ఉన్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక కొర్రీలు పెడుతున్నారని పేర్కొన్నారు. కనీసం పంటను ఆరబెట్టుకోవడానికి, తడవకుండా కాపాడుకోవడానికి పట్టాలు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం, రైతు సేవ కేంద్రం, రవాణా ఇన్‌చార్జిలు,కస్టోడియన్ ఆఫీసర్లు రైస్ మిల్లర్స్ తో కుమ్మక్కైధాన్యం దళారులకు అమ్ముకునే విధంగా వ్యవహరిస్తున్నరన్నారు. దీంతో 75 కేజీల బస్తాను రూ.1200 అమ్ముకొని బస్తాకు రూ.400 నుంచి 500 వరకు నష్టపోతున్నారని మధు తెలిపారు ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు విషయంలో పీయంయాప్, సీయాప్ ల పేరుతో అనేక ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 2.50 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగిందని సుమారు 13లక్షల దిగుబడి వస్తుదని అధికారుల అంచనా. మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ఉన్నప్పటికీ వ్యాపారులు మార్కెట్లో రూ.1600 నుంచి 1700 మధ్యలో కొనుగోలు చేస్తున్నారని మధు తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన పంటలతోపాటు ఆక్వా రైతులు పరిస్థితి కూడా దయనీయంగా మారిందన్నారు. కొనుగోలు నిబంధ నలు సడలించి ధాన్యం,మొక్కజొన్న,పత్తి తదితర పంటలను మద్దతు ధరలకే కొనుగోలు చేస్తామని ,అరటి రైతులకు న్యాయం చేస్తామని,ఉల్లి పంట రైతులకు హెక్టారకు రూ.50వేలు ఇస్తామని, భూమిలేని ప్రతి కౌలురైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందజేస్తామని అనేక వాగ్దానాలు చేశారు వీటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుఫాను వలన రూ.5500 కోట్లు పైగా నష్టం జరిగితే ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ.1000 కోట్ల మేర రైతులకు నష్టం జరిగిందని ఎన్యూమరేషన్ పూర్తి చేసి నెల రోజులైనా రైతాంగానికి నష్ట పరిహారం అందించలేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతాంగ డిమాండ్స్ పరిష్కారానికి కృషి చేయాలని మధు కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రేఖ భాస్కరరావు మాట్లాడుతూ ధాన్యం,మొక్కజొన్న,పత్తి పంటలను మద్దతు ధరలకు అదనంగా రాష్ట్రప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు . భూమి లేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు,వ్యవసాయ, ఉద్యాన తదితర అన్నిరకాల పథకాలు అమలు చేయాలని, మార్కెట్ లో ధరలు పడిపోయి నష్ట పోతున్న అరటి,నిమ్మ,బత్తాయి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, జట్ల సంఘం కె. రాంబాబు, నగర కార్యదర్శి వి. కొండలరావు, సహాయ కార్యదర్శులు సప్పా రమణ, పి.లావణ్య, రెడ్డి రమణ అల్లం వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాస్, ఎం. ప్రసాద్, నల్ల రామారావు, జిఏ రామారావు, , వెంకటరావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలి

- 80 గ్రామాలు 62 వేల సంతకాలు
- ఉచిత విద్యా,వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది
- కార్ల ర్యాలీలో సంతకాల ఫైళ్లు తరలింపు
- మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

**విశాలాంధ్ర - రాజానగరం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ వ్యాప్తంగా 17 వైద్య కళాశాలను ప్రైవేటీకరణం చేసేందుకు తలపెట్టిన వైనాన్ని ఉపసంహరించుకునే వరకు వైసీపీ తలపెట్టిన మహా యజ్ఞంలో తగ్గేదే లేదని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మంజూరు చేసిన 17 వైద్య కళాశాలలను ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో రాజానగరం నియోజకవర్గంలోని 80 గ్రామాల్లో సుమారు 62 వేల సంతకాలు సేకరించారు. దీనిలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని వైసీపీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద ఆధ్వర్యంలో ఎంపీపీ మండరపు సీతా రత్నం వీర్రాజు అధ్యక్షతన జరిగిన విలేఖర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్యానికి పెద్దపీట వేస్తూ ప్రవేశ పెట్టిన 17 వైద్య కళాశాలలు మంజూరు చేసిన సంగతి అందరికీ విదితమేనన్నారు. వాటిని పేదలకు,బడుగు బలహీన వర్గాలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందకూడదు అనే అక్కసుతో ఏపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజల నుండి వస్తున్న ఆగ్రహ జ్వాలలు నుండి తమ నియోజకవర్గంలో 80 గ్రామాల నుండి దాదాపు 62 వేల సంతకాలు ప్రజలు స్వచ్ఛందంగా పెట్టారన్నారు. అమలాపురం పార్లమెంట్ వైసీపీ అబ్జర్వర్ జక్కంపూడి విజయలక్ష్మీ మాట్లాడుతూ వైద్య,విద్యా రంగాలకు అగ్రతాంబూలం ఇచ్చింది, ఆరోగ్యశ్రీ పథకం తీసుకువచ్చింది వైఎస్ఆర్ అన్నారు. నాడు జగన్ ప్రవేశ పెట్టిన 17 వైద్య కళాశాలలను నేటి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం సరికాదన్నారు. సిజిసి సభ్యులు మేడా గురుదత్త ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన తరగతుల విద్యార్థులను ఉన్నత స్థానంలో నెలబెట్టాలనే ఉద్దేశ్యంతో జగన్ 17 వైద్య కళాశాలలను ప్రభుత్వ కళాశాలలుగా తీర్చిదిద్దితే నేటి ప్రభుత్వం కేవలం డబ్బుకోసం వాటిని ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రపన్నడం దారుణమన్నారు. అనంతరం కార్లు ర్యాలీ ప్రారంభించారు. రాజానగరం, సూర్యా రావుపేట, చక్రద్వారబంధం, రాదేయ పాలెం, శ్రీకృష్ణపట్నం, భూపాలపట్నం, పుణ్యక్షేత్రం, మోరంపూడి గ్రామాల మీదుగా ర్యాలీ నిర్వహించి సంతకాలు ఫైల్స్ ను జిల్లా వైసీపీ ఇంచార్జి చెల్లబోయిన వేణుకు అందజేసేందుకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు వాసంశెట్టి పెద్ద వెంకన్న, చందన నాగేశ్వరరావు,పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద, సర్పంచ్ కుందేటి ప్రసాద్,ఉప సర్పంచ్ కొల్లి వీర్రాజు, నాయకులు ప్రగడ చక్రి,గంగిశెట్టి సోమేశ్వరరావు, వేమగిరి కృష్ణ,అడబాల జగదీష్, గండి నానిబాబు, కూటి ప్రసాద్,వలవశెట్టి వెంకట రమణ, సంగీత ప్రసాద్, రాజానగరం, సీతానగరం, కోరుకొండ మూడు మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంబాల ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ

**విశాలాంధ్ర-గోకవరం:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. మూడు నియోజకవర్గాల పరిధి గ్రామాలలో వేలాది మందికి విద్య, వైద్య, ఆర్థిక పరంగా తన సేవలను అందిస్తున్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, తన వద్దకు సహాయం కోసం వచ్చే వారికి నిత్యం ఆయన చేసే దాన ధర్మాలు అనేకం. అయన చేసే సేవా కార్యక్రమంలో బియ్యం పంపిణీ కార్యక్రమం ఒకటి. ఆకలి బాధతో పేదవారు ఎవరు కూడా బాధపడకూడదనే సంకల్పంతో ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కంబాల శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాల గ్రామాల్లో నిరుపేదలు, వికలాంగులు, వృద్ధులు, భర్తను కోల్పోయి ఏ ఆధారం లేని మహిళ కుటుంబాలకు ప్రతి నెల వారి కుటుంబ సంఖ్యను బట్టి 15, 20, 25 కేజీల చొప్పున బియ్యం బస్తాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. గత ఏడాదిన్నరగా ప్రతి నెల బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. డిశంబర్ నెలకు సంబంధించి ఆయా గ్రామాలలోని పేదలకు కంబాల శ్రీనివాసరావు సిబ్బంది, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, బియాన్ని పంపిణీ చేసారు

## ఘనంగా బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్

**విశాలాంధ్ర-రాజమండ్రి:** ప్రముఖ ఫ్యాషన్ సంగీత ప్రదర్శనల వేదిక అయినటువంటి బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ జైపూర్ ఎడిసన్ వేగం పుంజుకుంది, మోటార్ క్రీడ మరియు ఫ్యాషన్ యొక్క ఉన్నతమైన స్థాయి యొక్క కూడలిగా మారింది. పరిమితిని అధిగమించి, జైపూర్ ఎడిషన్ మోటార్ క్రీడలచే ప్రేరేపించబడిన డిజైన్, అందమైన పెర్ఫార్మెన్స్ వేర్, మరియు ఉత్సాహవంతమైన ఫ్యాషన్ ప్రదర్శనను అన్వేషించింది. ఇవి 'ఫ్యాషన్ యొక్క తదుపరి ధోరణి'గా గుర్తించబడ్డాయి- వేగం మరియు ఖచ్చితత్వంతో ముందుకు దూసుకుపోయాయి.ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో, స్టైల్ మరియు పవర్ లు యొక్క అత్యంత వేగవంతమైన సర్క్యూట్ లోకి షోకేస్ రన్ వేని పునః ఊహించింది. ప్రముఖ డిజైనర్లు నమ్రత జోషిపుర మరియు అభిషేక్ పాట్నీలు అత్యంత ఉత్సాహవంతమైన మోటార్ కోర్ సౌందర్యాన్ని పునః వ్యాఖ్యానించారు, రేసింగ్ సంస్కృతిని స్టేట్మెంట్ ను చేసే ఫ్యాషన్ గా మార్చారు. బాలీవుడ్ స్టార్ హర్నాజ్ సంధు రన్ వేని ఫినాలే షోస్టాపర్ గా ఆధిపత్యంవహించారు, అందం మరియు వేగాల మిశ్రమాలను కలిగి ఉన్నారు, ర్యాప్ సెన్సేషన్ రఫ్తార్ షో యొక్క సంచలనమైన ఉత్సాహంతో జత కలిసిన ఆకట్టుకునే పెర్ఫార్మెన్సుతో ఆ నైట్ ను పూర్తి చేసారు. వేదికను లీనమయ్యే మోటార్ స్పోర్ట్ రంగంగా మార్చిన త్రీ ల్యాప్ రన్ వే అనుభవంతో షో ప్రారంభమైంది. "ఫ్యాషన్ మరియు సాంస్కృతిక సంభాషణలను తీర్చిదిద్దడంలో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఎల్లప్పుడూ ముందు స్థానంలో ఉంటుందన్నారు. టూర్ యొక్క జైపూర్ ఎడిషన్ ఆ కలను అత్యంత ఉత్సాహవంతమైన మోటార్ క్రీడ మరియు అందమైన గొప్ప-ఫ్యాషన్ లను సమ్మేళనపరచడం ద్వారా మరింత ముందుకు తీసుకువెళ్లిందని చెప్పారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**విశాలాంధ్ర - కొవ్వూరు :** విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నంతంగా రాణించాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు . కొవ్వూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ విద్యార్థులకు విజయకేతనం స్టడీ మెటీరియల్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మ శ్రీ, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్‌కు దీటుగా గవర్నమెంట్ స్కూల్స్ ని అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకుందని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విద్యార్థులకు కావలసిన వసతులు కల్పిస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు విద్య అందించడం లో విద్య కేతనం పుస్తకం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటుందని అన్నారు.

జడ్పీ చైర్ పర్సన్ గంట పద్మ శ్రీ మాట్లాడుతూ 40 మంది ఉపాధ్యాయుల అధ్యయనం చేసి ఈ స్టడీ బుక్‌ను తయారు చేశారని తెలిపారు.

అనంతరం మధ్యాహ్న భోజనాలు తనిఖీ చేసి, భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి అర్బన్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సురపనేని చిన్ని ఆళ్ల హరిబాబు కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్జిల్లి రామకృష్ణ సొసైటీ చైర్మన్ సుంకర సత్తిబాబు జడ్పీటిసి బొంత వెంకటలక్ష్మి జనసేన కొవ్వూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు కె నవ్య ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ కె డీఈవో వాసుదేవరావు, ఎండిఓ , ఎంఈఓ లు, , పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్క్రబ్ టైపస్ పై ప్రజలకు అపోహలు వద్దు

**విశాలాంధ్ర - సీతానగరం:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎం. భారతి ఆధ్వర్యంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. దీనిలో అన్ని శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ రకాల అభివ ృద్ధి పనులు గురించి అధికారులు వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ చైతన్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఏ గ్రామంలో కూడా స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కాలేదు అన్నారు. ఈ వ్యాధి పై ప్రజలను అప్రమత్తం చేస్తూ వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. విద్యుత్ శాఖ ఏ ఈ చంద్ర మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో గ ృహాలకు సోలార్ విద్యుత్ ఏర్పాటుకు సబ్సిడి ఇస్తుందన్నారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల విద్యాధికారి స్వామి నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రుసుము సకాలంలో చెల్లించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఏ. శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సత్యం, మదన్ మోహన్, జడ్పీటీసీ చలమల వెంకటలక్ష్మి , ఏ ఓ సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ గోపాల్, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీ గ్రామ కమిటీల ఎంపిక

**విశాలాంధ్ర-దేవరపల్లి:** దేవరపల్లి మండలం చిన్నాయగూడెం వైయస్సార్ గ్రామ కమిటీలను దేవరపల్లి మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కూచిపూడి వీర వెంకట సత్యనారాయణ సతీష్ వివరాలను బుధవారం వెల్లడించారు. చిన్నాయగూడెం వైయస్సార్ సిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా పుచ్చకాయల శ్రీరాం బాబు, ప్రధాన కార్యదర్శులుగా గోపే రాంబాబు, శ్రీను దుర్గారావు, దానం రాజేష్, కార్యదర్శులుగా దేశ బోయిన అమరయ్య, కళ్లెం కిషోర్, ఎడ్లపల్లి సోమరాజు, యంగల గంగాజలం నియమితులయ్యారు. ఎస్సీ విభాగం గ్రామ వైయస్సార్ సిపి కమిటీ అధ్యక్షుడిగా దాకే సుందరం, ప్రధాన కార్యదర్శులుగా వంశీ, తాతపూడి ప్రసాద్, కార్యదర్శులు గా బొందల మహాలక్ష్మి, అంబటి రవి ఎన్నికయ్యారు. గ్రామ కమిటీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా బేత కుసుమకుమారి, ప్రధాన కార్యదర్శులుగా బోగళ్ళ వెంకటలక్ష్మి, కోడాడ కుమారి కార్యదర్శులుగా మరపట్ల నాగమణి ,చిన్న మంగతాయారు ఎన్నికయ్యారు. బీసీ సెల్ గ్రామ కమిటీ విభాగం అధ్యక్షులుగా మండ ఫణీంద్ర, ప్రధాన కార్యదర్శులుగా కంబాల నరసింహారావు, పాముల శ్రీను, కార్యదర్శులుగా చీటికి బత్తుల శ్రీను, పల్లంట్ల హనీష్, గ్రామ యువజన విభాగం గ్రామ కమిటీ అధ్యక్షులుగా తాడేపల్లి అశోక్, ప్రధాన కార్యదర్శిగా పుచ్చకాయల సిద్ధార్థ, ఎండపల్లి నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా ఎర్ర గోళ్ళ గంగాధర్ రావు, కొరపాటి బాల యేసు నికమితులయ్యారు. రైతు విభాగం గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఇల్లూరి వీర వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులుగా సత్యనారాయణ, మండ శ్రీరామ్, కార్యదర్శులుగా నీలా పాల శ్రీను, మేడిపో బోయిన వెంకన్న, గ్రామ ప్రచార కమిటీ అధ్యక్షులుగా కసే రాజేష్, ప్రధాన కార్యదర్శులుగా గోపే అరవిందు, బడితే మురారి, కార్యదర్శులుగా ఏర్లపాటి ప్రసాద్, గంజి నాగరాజు లను నియమించినట్లు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచిపూడి సతీష్ తెలిపారు.

## ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**విశాలాంధ్ర - నల్లజర్ల :**ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు అన్నారు. నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు ఈడే శ్రీను కొంతకాలంగా కిడ్నీ సంబంధితవ్యాధితో బాధపడుతున్నారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స నిమిత్తం ప్రభుత్వం నుంచి 8 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు పత్రాన్ని శ్రీను ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను విరమించుకోవాలి

**విశాలాంధ్ర - నిడదవోలు :** జగన్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించదాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని నిడదవోలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు.నిడదవోలు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని పేదలకు వైద్యాన్ని,వైద్య విద్యను దూరం చేసేందుకే ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరించడం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సేకరించిన 56వేల114 సంతకాల పత్రాలతో వెళ్తున్న వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరిన బైక్ ర్యాలీ ఐ లవ్ యు నిడదవోలు నుండి నంగాలమ్మ గుడి, గాంధీ బొమ్మ సెంటర్,పాటిమీద గణేష్ చౌక్ సెంటర్ నుండి ఓవర్ బ్రిడ్జి పై నుండి సమిశ్రగూడెం మీదుగా రాజమండ్రి వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కేంద్రం కార్యాలయానికి చేరుకున్నాయి. ఈ కార్యక్రమం లో నిడదవోలు,కొవ్వూరు వైఎస్ఆర్సిపి పార్టీ పరిశీలికులు గిరిజాల బాబు, పట్టణ అధ్యక్షులు కామిశెట్టి సత్తిబాబు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ యలగడ బాలరాజు,పట్టణ కౌన్సిలర్లు, జిల్లా వ్యవసాయం సలహా మాజీ చైర్మన్, ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, వివిధ అనుబంధాల విభాగ అధ్యక్షులు,వివిధ గ్రామ వైస్సార్సీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# అనారోగ్యాల పాలవుతున్న ప్రజలు



**విశాలాంధ్ర - గోకవరం :**గ్రామాలలో బెల్టు షాపు లను నివారించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఏపీ ఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు విమర్శించారు. గోకవరం మండలం, కామరాజుపేట పంచాయతీ, శివరాం పట్నం లో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా, అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ నిరసన ధర్నాకు ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, నాయకత్వం వహించారు. ఈ ధర్నాని ఉద్దేశించి వీరాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో గ్రామ, గ్రామాన బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ఎనీ టైం మనీ ఏటీఎం లాగా ,ఎనీ టైం మద్యం ఈ బెల్ట్ షాపుల్లో అమ్ముతున్నారని దానివల్ల ప్రజలు మద్యానికి బానిసలై అనారోగ్యాల పాలై చిన్న వయసులోనే మరణిస్తున్నారని వాపోయారు. తక్షణమే బెల్ట్ షాపులను అరికట్టి, మద్యపానాన్ని నివారించాలని, మత్తు పానీయాలకు యువత బానిసలు అవ్వకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కె. సతీష్,నాయకులు రామలింగేశ్వరరావు, ఏఐఎఫ్‌టీయు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచె అంజిబాబు, గ్రామ నాయకులు జోకా పెద్దా, అర్జున్ , రమణ, నాగేశ్వరరావు ,వీరలక్ష్మి, సూర్యవతి, రఘుపతి, నాగమణి, లక్ష్మణ్ తతదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన కార్యదర్శులకు సత్కారం

విశాలాంధ్ర - కరప : పదోన్నతులు పొందిన కార్యదర్శులకు బుధవారం స్థానిక చంద్రన్న సమావేశ మందిరంలో ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు అధ్యక్షతన ఎంపీడీవో జె శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యదర్శులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం కృషితోనే పదోన్నతులు లభించేయని పేర్కొన్నారు. డిప్యూటీ ఎంపీడీవోలుగా పినిశెట్టి వీరభద్రరావు, బ్రహ్మానందం పదోన్నతి పొందగా, గ్రేడ్ వన్ కార్యదర్శులుగా యూ నిర్మలాదేవి, పి ఉమామహేశ్వరి, సురేష్, సచివాలయం వెల్ఫేర్ డిప్యూటీ ఎంపీడీవోగా కర్రీ శ్రీనివాస్ పదోన్నతులు పొందారు. మండల సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ అధికారులతో ఘనంగా సత్కరించారు. సూపరెంటెంట్ నరసింహం, ఏఈ నాగేష్, ఏపీవో రాయి ప్రభాకర్, పాల్గొన్నారు.

# విశాలాంధ్ర గోదావరి
## కాకినాడ జిల్లా

## జాతీయ స్థాయి టెన్నిస్ పోటీల్లో సూరిబాబు రాజు ప్రతిభ

విశాలాంధ్ర - పెద్దాపురం : మహారాష్ట్ర కొల్లాపూర్లో నిర్వహించిన జాతీయ స్థాయి టెన్నిస్ పోటీల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజుఉత్తమ ప్రతిభ కనపర్చారు. సీనియర్స్ విభాగంలో తలబడి డబల్స్ ఏఆర్‌రావుతో కలిసి రన్నరప్‌గా నిలిచి జాతీయ స్థాయిలో పెద్దాపురం పట్టణానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల తనకున్న ఆసక్తితో మరింత ముందుకు వెళ్ళి పట్టణానికి గుర్తింపు తేవాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. క్రీడా రంగం పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ప్రతిభ కనపర్చిన సూరిబాబు రాజును పట్టణ ప్రముఖులు, యువత, పుర ప్రజలు అభినందించారు.

## ఆక్వారంగ వృద్ధి, ఎగుమతుల విస్తరణపై ఎంపీ సానా సతీష్ ప్రశ్న

విశాలాంధ్ర - కాకినాడ : దేశంలో ఆక్వా రంగం వృద్ధి, మార్కెట్ విస్తరణ, మత్స్యకారుల ఆర్థిక బలోపేతం, దక్షిణ భారత ఆక్వా ఉత్పత్తుల తక్షణ రవాణా సౌకర్యాల ప్రాముఖ్యతపై బుధవారం రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు, కేంద్రం సమగ్ర నివేదికను అందించింది. కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లాలన్ సింగ్ వెల్లడించిన వివరాల ప్రకారం, 2024-25లో భారత్ 16.98 లక్షల టన్నుల సముద్ర ఆహారాన్ని రూ.62,408 కోట్లు విలువతో 130 దేశాలకు ఎగుమతి చేసిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. రొయ్యల ఉత్పత్తిలో ముఖ్య కేంద్రంగా నిలిచిన కాకినాడ-గోదావరి ప్రాంతం ఈ ఎగుమతుల్లో కీలక పాత్ర పోషిస్తున్నదని కేంద్రమంత్రి పేర్కొన్నారు. కొత్త మార్కెట్ల విస్తరణ, విలువ జోడింపుపై కేంద్రం చేపట్టిన చర్యలు కాకినాడ నుండి రొయ్యల ప్రాసెసింగ్, ఎగుమతి యూనిట్లకు అవకాశాలను పెరుగనున్నాయని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో విలువ ఆధారిత ఉత్పత్తుల ఉత్పత్తి, కొనుగోలుదారు-అమ్మకందారు సమావేశాలు, విలువ జోడింపుపై శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కేంద్రమంత్రి మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లాలన్ సింగ్ పేర్కొన్నారు. దేశీయ వినియోగం పెంచేందుకు 34,788 మౌలిక సదుపాయ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. విలువ ఆధారిత సముద్ర ఆహారాలపై జీఎస్టీ 12% నుంచి 5%కు తగ్గించడం వినియోగాన్ని పెంచుతుందని చెప్పారు. మత్స్యకారులకు ఖజజ ద్వారా రూ.2 లక్షల వరకు రుణాలు లభిస్తున్నప్పటికీ, ప్రత్యేక టాప్-అప్ లోన్లకు ప్రస్తుతం నిబంధనలు లేవని కేంద్రం మంత్రి స్పష్టం చేశారు. దక్షిణ భారతదేశం నుండి ఆక్వా ఉత్పత్తుల రవాణా కోసం ప్రత్యేక రైలు సేవ ప్రవేశపెట్టే ప్రణాళిక లేదని రైల్వే శాఖ కేంద్రమంత్రి తెలియజేశారు.

## కోటి సంతకాల ర్యాలీకి కదిలొచ్చిన జన ప్రభంజనం

- వైద్య కళాశాలల ప్రైవేటుపరంపై సర్వత్రా ఆగ్రహం
- నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని

కో-ఆర్డినేటర్ దొరబాబు డిమాండ్

విశాలాంధ్ర - పెద్దాపురం : గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరంచేయాలన్న కూటమి ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ చేపట్టిన కోటి సంతకాల సేక రణలో భాగంగా పెద్దాపురం నియోజకవర్గంలో అనూహ్య స్పందన లభించింది. కో-ఆర్డినేటర్ దొరబాబు మాట్లాడుతూ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరంగా చేయాలన్న చంద్రబాబు సర్కారు ఆ నిర్ణయాన్ని సత్వరమే ఉపసంహరించుకోవాలన్నారు. చంద్రబాబు పాలన తీరుపై వ్యతిరేకంగా ఉన్న ప్రజలు సైతం స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చారన్నారు. నియోజకవర్గంలో సేకరించిన సుమారు 50 వేల సంతకాల ప్రతులను కాకినాడ జిల్లా కార్యాలయానికి పంపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గవరసాని సూరిబాబు. ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, బందారు వీరబాబు, జోకా నానాజీ, వట్టికూటి రాజ్కుమార్, సుందరెడ్డి రాజు ఊబా జాన్ మోజెస్, తలారి దొరబాబు, డాక్టర్ భద్రరావు, ఇదుసుమళ్ల సాయి.. సేపేని సురేష్, నాగబోయిన రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ అంతర్ వర్సిటీ వాలీబాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ (పురుషుల) ఛాంపియన్ షిప్ పోటీలు జెఎన్‌టి యుకె, ఆదిత్య ఇంజనీరింగ్ కళా శాల రాజీవ్ గాంధీ కళాశాల సంయు క్తంగా నిర్వహిస్తున్న విషయం విదితమే మొదటి రోజు పోటీలు వివిధ టీమ్‌ల మధ్య హోరా హోరీగా సాగాయని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ టోర్నమెంట్ డిసెంబర్ 10 నుండి 14 వరకు 2025 వరకూ జరుగుతుంది. దక్షిణ భారతదేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుండి మొత్తం 138 జట్లు ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి. పూల్ డి-ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్‌లో జరుగుతున్నాయని, ఈ సంవత్సరం పోటీలు నాకౌట్-కమ్-లీగ్ ఫార్మాట్‌లో నిర్వహించబడుతున్నాయి. బుధవారం ప్రారంభమైన పోటీలు సాయంత్రం వరకు ఉత్సాహపూరిత వాతావర ణంలో ఉత్కంఠంగా జరిగాయి, తొలిరోజులో భాగంగా అల గప్ప యూనివర్సిటీ చెన్నై, కన్నూర్ యూని వర్సిటీ కేరళ, యూనివర్సిటీ అఫ్ అగ్రికల్చర్ అండ్ సైన్సెస్, కర్ణాటక ప్రిస్ట్ యూనివర్సిటీ తాంజవూర్, తదితర యూనివర్సిటీ జట్లు పాల్గొనగా, మొదటి రౌండ్ విజేతలుగా కన్నూర్ యూనివర్సిటీ, మధురై కామరాజు యూనివర్సిటీ తమిళనాడు, జెఎన్‌టియూ హైదరాబాద్, వెల్ టెక్ చెన్నై, వినాయక మిషన్ సాలెం జట్లు నిలిచాయని ఆదిత్య వ్యాయామ ఉపాధ్యాయ విభాగాధిపతి రవి తెలిపారు.

## మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ కూటమి ప్రభుత్వం కుట్ర

-వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు, కిర్లంపూడి : పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకే కూటమి ప్రభుత్వం కుట్ర పన్న దమే కాకుండా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, జగన్ మోహన్ రెడ్డికి ప్రజల్లో మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతోనే మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేపట్టిందని ప్రత్తి పాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆరోపించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీక రణను నిరసిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణపై ముద్రగడ నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడగిరి బాబు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం రౌతులపూడి, మండలాలు ఏలేశ్వరం పట్టణంతోపాటు సుమారు 58 వేల 410 సంతకాలు సేకరించా మన్నారు. సేకరించిన సంతకాలను మండల కన్వీనర్‌ల సమక్షంలో కాకినాడ జిల్లా పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే విధంగా పరిపాలన సాగిస్తుందని విమర్శించారు. దానిలో భాగంగా వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు ఒమ్మి రఘురాం, తుని నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి జమీలు, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి. రాష్ట్ర వైసిపి యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవిందు, జెడ్పిటీసిలు గొల్లు చినదివాణం, బెహరా దొరబాబు, వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర నాయకులు అడపా సోమేష్, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడాల వెంకటరత్నం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి, మండలాలతో పాటు ఏలేశ్వరం రూరల్ మండలం వైసిపి అధ్యక్షులు నాని పాల్గొన్నారు.

## జాతీయ రహదారులకు భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కలిసి కాకినాడ రూరల్ వాకలపుడి నుంచి అన్నవరం వరకు నిర్మించిన జాతీయ రహదారి భూ సేకరణ పురోగతి, కాకినాడ సెజ్ భూములు రైతులు పేరున బదిలీ చేసే ప్రక్రియపై రెవెన్యూ, కెఎస్‌ఈజెడ్, ఎన్‌హెచ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సేకరణ, సెజ్ భూములు వివరాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..కాకినాడ పోర్టును జాతీయ రహదారులకు అనుసంధానం చేసే ప్రక్రియలో భాగంగా వాకలపుడి నుంచి అన్నవరం వరకు నిర్మించిన జాతీయ రహదారికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. జిల్లాలో యు కొత్తపల్లి, తొండంగి మండలాల్లో ఎస్‌ఈజెడ్ లిమిటెడ్ కింద కాకినాడ డివిజన్, పెద్దాపురం డివిజన్ పరిధిలో ప్రత్యామ్నాయ భూమి 259.040 ఎకరాలు, రైతులు వదిలేసిన భూమి 930.176 ఎకరాల భూమిని 1,545 మంది రైతులకు బదిలీ చేయాల్సి ఉందన్నారు. ఈ భూములకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రిజి స్ట్రేషన్ పత్రాలపై స్టాంపు డ్యూటు, రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రి య వేగవంతం చేసేందుకు రెవెన్యూ, కెఎస్ ఈజెడ్, శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, సెజ్ భూములను రైతుల పేరును బదిలీ చేసే ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె శ్రీరమణి, ఎస్‌ఈజెడ్ ఎస్డీసీ ఎన్ శ్రీధర్, కాకినాడ సెజ్ జీఎం ఎం శ్రీనివాసు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృభూమిపై భారతీయుడి ప్రేమను ప్రతిబింబించే గీతం 'వందే మాతరం'

విశాలాంధ్ర - కాకినాడ : జాతీయ భావజాలానికి ప్రతీకగా నిలిచిన వందే మాతరం గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక చర్చలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పాల్గొని భావోద్వేగభరితంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన వందేమాతరం గీతం చరిత్ర, భారత స్వాతంత్ర్య సమరంలోని దాని పాత్ర, అలాగే తన స్వస్థలం కాకినాడతో ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని వివరించారు. ఎంపీ మాట్లాడుతూ వందే మాతరం గీతం ఏ మతానికీ చెందింది కాదని, మాతృ భూమి పట్ల భారతీయుడి ప్రేమను ప్రతి బింబించే జాతీయ గీతమని గుర్తు చేశారు. బంకిమ్ చంద్ర చటర్జీ రచిం చిన ఈ గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో లక్షలాది మందికి ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. తన స్వస్థలం కాకినాడలో 1923లో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహాసభలో చోటుచేసుకున్న చారి త్రక సంఘటనను ప్రస్తావించారు. వందే మాతరం గీతంపై అభ్యంతరంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మౌలానా మహమ్మద్ అలీ జౌహర్ సభనుంచి బయటకు వెళ్లిన ఘటన చరిత్రలో ఒక బాధాకరమైన అధ్యాయంగా మిగిలిందని పేర్కొన్నారు. అదే ఘటనకు శతాబ్ద కాలం తర్వాత చరిత్ర ఇచ్చిన సమాధానంగా, నవంబర్ 7, 2025న, కాకినాడలో మౌలానా మహమ్మద్ అలీ వీధికి "వందే మాతరం మార్గ్" అనే పేరు పెట్టిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇది కేవలం ఒక రోడ్డు పేరు మార్పు కాకుండా జాతీయ చైతన్యానికి ఇచ్చిన గౌరవమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డా రాధా మోహన్ దాస్ అగర్వాల్, ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారని పేర్కొన్నారు.

## నిర్మలా సీతారామన్‌తో ఎంపీ ఉదయ్ భేటీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ బుధవారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మామిడి తాండ్రపై కేంద్రం ఇటీవల జీఎస్టీని భారీగా తగ్గించడంతో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఏపీలో ముఖ్యంగా కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం చేబ్రోలులో మామిడి తాండ్ర పరిశ్రమ ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు, రూ.400 కోట్లు టర్నోవర్ కలిగిన ఈ పరిశ్రమ ద్వారా సుమారు 15 వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని, ముఖ్యంగా గ్రామీణ మహిళలు అధిక సంఖ్యలో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. గత ఎన్నికల సమయంలో మామిడి తాండ్రపై జిఎస్టి తగ్గించేందుకు కృషి చేయాలని పవన్ కళ్యాణ్‌కు పరిశ్రమ యజమానులు విన్నవించుకోన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు మామిడి తాండ్ర పరిశ్రమలను ప్రత్యేకంగా సందర్శించడంతో పాటు ఈ ఏడాది ఫిబ్రవరి, ఆగస్టు నెలల్లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కు లేఖలు రాసి జీఎస్టీని తగ్గించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్రం మామిడి తాండ్రపై జిఎస్టిని 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించిందన్నారు. జిఎస్టి తగ్గింపు ద్వారా చిన్న, మధ్య తరహా మామిడి తాండ్ర పరిశ్రమలకు ఊరట లభిం చడంతోపాటు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహ కంగా ఉంటుందని, తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తన విజ్ఞప్తి మేరకు జీఎస్టీ పై సానుకూల నిర్ణయం తీసుకున్న మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం

విశాలాంధ్ర - సామర్లకోట : అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సామర్లకోట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు సమక్షంలో మానవ హక్కుల దినోత్సవం సంఘం జిల్లా అధ్యక్షులు నూతలపాటి అప్పల కొండ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామర్లకోట మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్య పాల్గొని మాట్లాడారు. సామర్లకోటలో మానవ హక్కుల సంఘం ప్రతినిధులు నిత్యం ప్రజా సమస్యలపై మాట్లాడతా ఉంటారని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ఉంటారని మానవ సంబంధాలు మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీవిద్య అన్నారు. మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు నూతలపాటి అప్పల కొండ మాట్లాడుతూ అంతర్జా తీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకోవడానికి కారణం మనకు ఉండే హక్కుల గురించి అనగా ప్రతి పౌరుడికి స్వేచ్ఛస్వతంత్రం సమాన త్వం తగిన గౌరవంతో బతికే హక్కు లను మానవహక్కులుగా గుర్తించి 19 48 డిసెంబర్ 10న ఐక్య రాజ్యసమితి సభ్య దేశాలు అందరూ ఏకగ్రీయంగా మానహక్కుల కమిషన్‌ను ప్రకటించినట్లు భారతదేశంలో 1993 లో పార్లమెంట్లో జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆమోదించబడగా రాష్ట్రాల్లో కూడా మానవ హక్కుల కమిషన్లు ఏర్పాటు చేశారన్నారు. ఈ మానవ హక్కుల కమిషన్‌లో సామాన్య ప్రజలకు ఏ సమస్యలున్నా, ఆయా శాఖల అధికారుల ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగిన, మానవ హక్కులకు భంగం కలిగిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ గాని స్వయముగా ఫిర్యాదు చేసుకొని న్యాయం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమానికి మేము నడిపించడానికి మా సంఘ సభ్యులు ఉన్నామట్ల ధనలక్ష్మి, ఉన్నామాట్ల విశ్వనాధం, కాశి చంద్రావతి, కాశి సిరిషలు అందించిన ఆర్థిక సహాయంతో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కాగా సంఘం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య ప్రశాంసించారు. ఈ సందర్భంగా తొలుత కేకు కోసి వార్షికోత్సవ వేడుకలు జరపడంతో పాటు ఆసుపత్రిలోని రోగులు, స్థానిక భవిత పాఠశాల దివ్యాంగ చిన్నారులకు నాయకులు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ వేడుకలో సంఘం ఉపాధ్యక్షులు జుత్తిక అప్పారావు, కార్యదర్శి కుంచె నానిబాబు, ఎండి వల్లిభాష, ఎండి మున్వార్, సంఘ సభ్యులు, గర్భిణీలు, వైద్య అధికారులు, ఆసుపత్రి సిబ్బంది భవిత సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధుడికి త్రీ వీలర్ బ్యాటరీ వాహనం మంజూరు

విశాలాంధ్ర - రాజోలు : ఇటీవలే మెంథా తుపాన్ ప్రభా వంతో నష్ట పోయిన కొబ్బరి రైతుల సమస్యలను తెలుసుకు నేందుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కల్యాణ్‌కు రాజోలు శివకోడు పర్యటనలో కొమ్ముల త్రినాథరావు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. తనకు రెండు సార్లు వాహన ప్రమాదాలు జరిగాయని, తనకు ఇళ్లు లేక తాటకు ఇంట్లో నివాసం ఉంటునానని వాహన ప్రమాదం వల్ల నడవలేక ఇబ్బంది పడుతున్నాను మీరు నాకు ఏదైనా వాహనాన్ని ఇప్పించాలని పవన్ కల్యాణ్‌కు తన సమస్యను విన్నవించుకున్నారు. పవన్ కల్యాణ్ వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్‌తో మాట్లాడి బాధితునికి త్రినాథరావు బ్యాటరీ వాహనాన్ని అందించాలని ఆదేశించారు. నవంబర్ 26న కొమ్ముల త్రినాథరావు ఇచ్చిన సమస్యపై కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ త్వరిత గతిన త్రీ వీలర్ బ్యాటరీ వాహనంను మంజూరు చేశారు. ఆవాహనాన్ని బుధవారం జనసేన నాయకులు ఆధ్వర్యంలో కొమ్ముల త్రినాథరావుకు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు పిండి రాజా మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తి తన సమస్యపై ఇచ్చిన పిర్యాదును వెంటనే స్పందించి త్రీ వీలర్ బ్యాటరీ వాహనంను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ద్వారా మంజూరు చేసి ఇవ్వడాన్ని జనసేన పార్టీ నాయకులందరం చాలా సంతోషంగా ఉందని ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు సేవ చేయడంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ ముందుటారని పిండి రాజా పవన్ కల్యాణ్ చేస్తున్న సేవలపై కొనియాడారు. తాటిపాక గ్రామానికి చెందిన త్రినాథ్ రావు అను నేను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నా సమస్యపై ఇచ్చిన పిర్యాదును వెంటనే స్పందించి నాకు వాహనాన్ని అందజేసిన పవన్ కల్యాణ్‌కి జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు పోలిశెట్టి నాయుడు, జనసేన నాయకులు పిండి సురేష్, రొక్కల నాగేశ్వరరావు, నాగా సుబ్బారావు, ఐలా నాగేశ్వరరావు, లింగోలు కృష్ణ, దిర్శల చంటి, మోటుపల్లి వీరభద్రరావు, పిండి అక్షయ కుమార్, నిమ్మకాయల నాయుడు, వాకపల్లి వీరు, గుత్తుల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఉదయ్‌కు జిల్లా కాప్స్‌రాక్స్‌టీం కృతజ్ఞతలు

విశాలాంధ్ర - కాకినాడ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం జరిగిన ప్రత్యేక చర్చలో భాగంగా మన జిల్లాకు చెందిన తొలితరం స్వతంత్ర సమరయోధుడు, కాపు ముద్దుబిడ్డ ద్వార బంధాల చంద్రయ్య దొర గురించి ప్రస్తావించడంతో పాటు, ఆయన పోరాటపటిమను పార్లమెంట్ వేదికగా తెలియచెప్పిన కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌కి ప్రత్యేక హృదయ వందనాలు తెలుపుకుంటున్నాము. దేశ పార్లమెంటు చరిత్రలోనే ఒక కాపు సమరయోధుడు గురించి మొదటిసారి ప్రస్తావించిన ఘనత ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కి దక్కుతుందని హర్షం వ్యక్తం చేస్తున్నాము. చరిత్రలో మరుగున పడ్డ ఒక కాపు స్వతంత్ర సమరయోధుడిని స్మరింపచేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చరిత్రలో నిలిచిపోయారని, కాప్స్ రాక్స్ ఫౌండర్ పెద్దిరెడ్డి శివ భాస్కర్ ఆదేశానుసారం కాకినాడ జిల్లా టీం త్వరలోనే ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ని ప్రత్యేక కలవడం జరుగుతుందని కాప్స్ రాక్స్ జిల్లా కో ఆర్డినేటర్ నాగడమూడి సత్యనారాయణ రాజు తెలిపారు.

## నాయకంపల్లిలో ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ నిర్వహించిన 7 రోజుల ప్రత్యేక శిబిరం నాయకంపల్లి గ్రామంలో విజయవంతంగా ముగి సింది. చివరి రోజు, వాలంటీర్లు గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "స్టాండ్ ఫర్ నెక్స్ట్ జెన్" అనే అవగాహన, ప్రోత్సాహక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళా విద్యార్థినులకు శానిటేషన్‌పై అవగాహన కల్పించారు. అదేవిధంగా 8, 9, 10వ తరగతి విద్యార్థులకు భవిష్యత్తులో చదువు పరం గా వారికి లభించే అవకాశాలు, వారి కలలకు సరిపడే కోర్సులను ఎంచుకోవడం ఎలా అనే విషయాల్లో మార్గదర్శనం ఇచ్చారు. దీనితో పాటు విద్యార్థులు, విద్యార్థినుల కోసం క్రీడా పోటీలు కూడా ఏర్పాటు చేశారు. అనంతరం అందరూ కలిసి ఎన్ఎస్ఎస్ ప్రతిజ్ఞ చదివి, గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపి శిబిరాన్ని ముగించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ డా ఎ రమేష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ప్రోగ్రాం ఆఫీసర్లు ఎంతో శ్రద్ధతో కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా ఎం రఘునాథ్, సిహెచ్ రామ్‌ప్రసాద్ మరియు 50 మంది విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బాబోయ్ కోతుల బెడద... బెంబేలెత్తిపోతున్న ప్రజలు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : మండలంలోని అమీనాబాద్ గ్రామంలో కోతుల బెడదతో జనం బెంబే లెత్తిపోతున్నారు. ఒక మంద కింద గ్రామం మీద పడి రాత్రి పగలు తేడా లేకుండా భయభ్రాంతులకు గురిచేస్తూ ఇళ్లల్లోకి వస్తున్నాయని గ్రామస్తులు వాపో తున్నారు. కొంతమందిని బెదిరించి ఇంటిలో ఉన్న తినుబండారాలను ఎత్తుకు వెళుతూ ఎవరు అడ్డు వస్తే వారిని కరిచి వెళ్ళిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని కోతుల బెడద నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## కాకినాడ జీజీహెచ్లో తల్లిపాలు అందజేత

విశాలాంధ్ర - పెదపూడి : జి మామిడాడ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో నిరంతరం చేస్తున్న సేవ కార్యక్రమాలతో పాటు వినూత్నంగా ఒక తల్లి తన పాలును సేకరించి తల్లిపాల బ్యాంకుకి అంద జేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ 316 జిల్లా రెండో ఉప గవర్నర్ పెద్దిరెడ్డి ఉమా మహేశ్వరరావు అన్నారు. జి మామిడాడ లయన్స్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు ఆస్ఏరికె చౌదరి కుమార్తె ఈదల శాంతాదేవి స్వయంగా గత 30రోజులుగా సుమారు 4 లీటర్ల తన పాలు సేకరించింది. ఆ పాలును బుధవారం కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్)లో ఉప గవర్నర్ ఉమామహేశ్వరరావు తల్లిపాలు బ్యాంకుకి, ఆస్పత్రి అధి కారులకు అందజేశారు. స్థానిక క్లబ్ అధ్యక్షుడు సబ్బెళ్ల శ్రీనివాస్రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా లయన్స్ సేవా ప్రవంతిలోనే ఇలాంటి కార్యక్రమం చేపట్టడం మొట్ట మొదటిసారి అన్నారు. ఇంతటి మానవతా విలువలు కలిగిన సేవకు శ్రీకారం చుట్టిన శాంతాదేవి, ప్రోత్సహించిన భర్తను, తండ్రిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. అనంతరం వారు జి మామిడాడ గ్రామంలో ఇటీవల కేన్సర్ వ్యాధికి గురై ఆపరేషన్ చేయించుకని కోలు కుంటున్న నందిక అర్జున్ను పరామర్శించారు. యానాం లయన్స్ క్లబ్ రూ.10,000, కాపులపాలెం క్లబ్ రూ.10,000, కాకినాడ సఖి క్లబ్ వారు రూ.5.000 మొత్తం రూ.25,000 ఆర్థిక సహాయన్ని అర్జున్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమం లో క్లబ్ అడ్మిన్ మంద రాజారెడ్డి, ఉపాధ్యక్షుడు పేకేటి సూర్య ప్రకాష్రవు, సీనియర్ సభ్యులు పప్పు రామకృష్ణారెడ్డి, "రాయుడు రాఘవ, డివి కృష్ణారెడ్డి, చిన్న గురువు, నందిక ప్రమీళ, పాల్గొన్నారు.

## ప్రశ్నించడం ప్రజల నైతిక హక్కు

విశాలాంధ్ర - పెదపూడి : అంతర్జా తీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా వరంగల్ కాకతీయ విశ్వ విద్యాలయంలో సమావేశం నిర్వహించారని జి మామిడాడకు చెందిన, జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, రాజ వైద్య డాక్టర్ మేడపాటి భామిరెడ్డి తెలిపారు. బుధవారం కాకతీయ విశ్వ విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్య క్రమం నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ఛైర్మన్ శ్రీనివాస్ అధ్య క్షతన జరిగింది. ఈ సందర్భంగా భామిరెడ్డి మాట్లాడుతూ మానవ హక్కులు ఎలా ఉపయోగించాలి. అన్ని ప్రభుత్వ శాఖలలో న్యాయపరమైన అంశాలు ఏవిధంగా తెలుసుకోవాలి, పర్యావరణాన్ని, అడవుల పరిరక్షణ కోసం ఏలా ఉద్యమించాలి అని దానిపై వివరించానన్నారు. కార్యక్రమంలో విశ్రాంత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, జాతీయ సమాచారశాఖ కమీషనర్ ఆచార్య మాడభూషి శ్రీధర్ పాల్గొన్నారు.

## ర్యాలి గ్రామంలో పవిత్రోత్సవాలు సాగరభరితం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలంలోని ర్యాలి గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవస్థానంలో పవిత్రోత్సవాలు భక్తి పూర్వకంగా ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్రోత్సవముల రెండవ రోజు సందర్భంగా ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యావచనం, పవిత్రములకు పర్యగ్నికరణం, ఉత్సవ మూర్తులకు స్నపనీ తిరుమంజనం, శాంతి హోమములు నిర్వహించగా, సాయంత్రం పవిత్రముల ఊరేగింపు, పంచశయ్యా ఆధివాసం, పౌత్రము, సర్వదేవతా ఆహ్వానం, మహా శాంతి హోమములు నిర్వహించారు. కార్యనిర్వాహణాధికారి బి వెంకటరమణ మూర్తి ఆధ్వర్యంలో శ్రీనివాస్, దత్తు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్‌ను కలిసిన రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సత్యవతి

విశాలాంధ్ర - రామచంద్రపురం : రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాష్ట్ర మంత్రి సుభాష్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రామచంద్ర పురం పట్టణంలోని 2,4 బూత్‌లకు సత్యవతిని పార్టీ అధిష్టానం నియమించిన నేపథ్యంలో ఆయా బూత్‌లో ఉన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుసుకొని అక్కడ సంగతులను, పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చర్చించారు. అనంతరం మంత్రి సుభాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా, పార్టీను మరింత పటిష్టం చేసేలా కృషి చేయాలని మంత్రి సుభాష్ సూచించారు.

# విశాలాంధ్ర
# డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

## మోడరన్ హైస్కూల్‌లో స్పోర్ట్స్ వీక్ ప్రారంభం

విశాలాంధ్ర - రామచంద్రపురం : పట్టణంలో మోడరన్ హైస్కూల్‌లో బుధవారం స్పోర్ట్స్ వీక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాజ్యోతిని మోడరన్ విద్యాసంస్థల అధినేత జివి రావు వెలిగించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పీఈటీ శివకుమార్ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. జివిరావు మాట్లాడుతూ ప్రతి ఆకాడ మిక్ ఇయర్‌లో క్రమం తప్పకుండా స్పోర్ట్స్ వీక్ నిర్వహిస్తున్నట్లు తెలి పారు. విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా, వారి అభిరుచికి అనుగుణంగా వివిధ ఆటల్లో ప్రోత్సాహం ఇస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అత్యుత్తమ మార్కులతో పాటు వివిధ క్రీడల్లో విద్యార్థుల నైపుణ్యం చాటుకునేందుకు స్పోర్ట్స్ వీక్ నిర్వహించడం అభినందనీయమన్నారు.

## తుపాను బాధిత రైతులకు పరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర - రాజోలు : తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, పంటలకు కనీస లాభసాటి మద్దతుధర ఇవ్వాలని బుధవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం తాటిపాక మార్కెట్ యార్డు వద్ద సీపీఐ రైతు సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున జరిగిన ధర్నాకు సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన తాతారావు నాయకత్వం వహించారు. దేవ సురేష్ బాబు, గద్దం ప్రభాకర్‌రావు, పిడియం రాష్ట్ర నాయకులు దిపాటి శివప్రసాద్, పుల్లెం ఆనంద్, రైతు నాయకులు కలిగిత వల్లం రాజు, చిలకపాటి శ్రీధర్, బత్తుల జనార్ధన్‌రావు, డాక్టర్ జాన్ బాబు, సిపిఐ నాయకులు బత్తుల రవి ప్రసాద్, డి భానోజీ, వై వెంకట్, తాడి సత్యనారాయణ, సరెళ శివ, భోగి రామకృష్ణ, తాడి రాజు పాల్గొన్నారు.

## సివి రామన్‌లో మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం సివి రామన్ పాఠశాలలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్‌ను కలిసి కోరడం జరిగిందని ఆర్‌విఎస్‌యు స్టేట్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ కంటిపల్లి నరేంద్ర తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన కలిసి సమావేశానికి హాజరుకావాలని కోరినట్లు నరేంద్ర చెప్పారు. నరేంద్ర మాట్లాడుతూ మాదకద్రవ్యాల ప్రభావం రాష్ట్రంలో అధికంగా ఉందని. అనేక దుర్వ్యసనాలకు సంఘటనలకు మత్తు పదార్థాల కారణమని అన్నారు. కనుక విద్యార్థులు ఇప్పటినుండే జాగ్రత్తలు తీసుకోవాలని ఈ మాదకద్రవ్యాల నివారణ పై సదస్సు ఏర్పాటు చేశామని రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ ఆర్‌విఎస్‌యు స్టేట్ జాయింట్ సెక్రెటరీ కంటిపల్లి నరేంద్ర తెలిపారు.

## సాకుర్రు మాజీ సర్పంచ్ కన్నుమూత

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : అమలాపురం రూరల్ మండలం సాకుర్రు మాజీ సర్పంచ్ ఆకుల వెంకటలక్ష్మి బుధవారం మృతి చెందారు. ఆమె మృతికి సంతాపం తెలియజేస్తూ సాకుర్రు శ్రీ వేదుల విశ్వనాథం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రెండు నిముషాలు మౌనం పాటించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అదేవిధంగా ఆమె మృతికి ప్రస్తుత సర్పంచ్ గుత్తుల చిరంజీవి, వైస్ ఎంపిపి ఎంపిటీసీ సభ్యులు పోలుమూరి బాలకృష్ణ, మాజీ సర్పంచ్‌లు ముల్లపర్తి సత్యనారాయణ, సిహెచ్ సత్య సాయిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు పోలుమూరి దర్మపాల్, పికె రావు, సిహెచ్ బుల్లి బాబులు, సిహెచ్ సత్యనారాయణ, ఎన్ సూర్యచంద్రరావు, బందారు వెంకటేశ్వరరావు, శిరగం సత్తిబాబు, పత్తి పండు మరియు తదితరులు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కోటి సంతకాలు సిద్ధం ... గవర్నర్ అపాయింట్‌మెంట్ కోసం యత్నం

విశాలాంధ్ర - అల్లవరం : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా నిర్వహించిన "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి సమీకరించిన సంతకాలను రాష్ట్ర గవర్నర్ వద్దకు పంపించేందుకు సిద్ధం చేసిన జిల్లా వైసీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ, అమలాపురం ఎస్సీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గవర్నర్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరుతున్నామని మాజీ ఎంపీ చింతా అనురాధ తెలిపారు.

## బాల్య వివాహ ముక్త్ భారత్ పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - కాకినాడ : బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల క్యాంపెయిన్‌లో భాగంగా కాకినాడ జిల్లా, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో కాకినాడ ఐడియల్ డిగ్రీ కాలేజ్‌లో బాల్య వివాహ ముక్త్ భారత్‌పై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహముక్త్ భారత్ క్యాంపెయిన్ నవంబర్ 27,2025 నుండి మార్చి 16,2026 వరకు ప్రధాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల నుండి బాలలను కాపాడవలసిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. బాలలను స్నేహపూరిత వాతావరణంలో తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. బాలివివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, రక్షణ మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను కూడా దూరం చేస్తుంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతీ ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిసిన ఏ ప్రయత్నాన్ని అయినా పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియపరచాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ వెంకట్రావు మాట్లాడుతూ ఎవరైనా బాల్యవివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన లేదా 18 సంవత్సరాలు అమ్మాయికి నిండకుండా 21 సంవత్సరాలు అబ్బాయికి వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం లేదా పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ మరియు మానవహారం చేయించడం జరిగినది. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్టు సమాచారం తెలిసిన లేదా జరుగుతున్నట్టు చూసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి పోలీస్ నెంబర్ 112 లేదా ఉమెన్ హెల్ప్ లైన్ 181కి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కామరాజు, జిల్లా బాలల పరిరక్షణ సంరక్షణ అధికారులు కె శ్రీనివాసరావు, జె విజయ, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ బి కుమారి, బి దుర్గారాణి, ఎన్ చిన్నిబాబు, ఎం సుధాకర్, దుర్గాభవాని, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యాధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

### కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : వైద్యాధికారులు బాధ్యతాయుతంగా, అత్యంత శ్రద్ధతో పనిచేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లోని వివేకానంద సమావేశ మందిరంలో వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. కాకినాడ జిల్లాలోని అన్ని పిహెచ్‌సి, యుపిహెచ్‌సి వైద్యాధికారులు స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అప్రమత్తత, 24/7 పిహెచ్‌సిలో సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. ఈ నెల 21 తేదీన నిర్వహించే పల్స్ పోలియో పై సన్నద్ధత, పిఎంఎస్ఎంఏ సర్వే 100% అయ్యేలా చూడాలని, పిఎంజెవై, ఎన్‌సిడి. 4.0 సర్వే, అసంక్రమిత వ్యాధుల ఆరోగ్య సిహెచ్, హెచ్ఎంఐఎస్, యు విన్ పోర్టల్, ఎబిహెచ్ కాంప్లెయిన్ నేషనల్ డి వార్మింగ్ డే, టివి, లెప్రసీ కేసులు, సీజనల్ వ్యాధులు, సైబర్ నేరాలకు సంబంధించి ఒకటి హెచ్చరికల గురుంచి, ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు ఏవిధంగా జరుగుతున్నాయో తెలుసుకొని అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించారు. ఎప్పటికప్పుడు అన్ని యాప్‌లలో వివరాలు నమోదు పరిశీలించి నూటికి నూరు శాతం అమలు అయ్యే విధంగా చూడాలన్నారు. మాతృ మరణాలపై, శిశువు మరణాలు తగ్గించేలా నివారణ చర్యలు ఎలా చేపట్టాలో తెలియజేశారు.

## 12న జరిగే సదస్సును జయప్రదం చేయండి



విశాలాంధ్ర - కాకినాడ : ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు అమ లుకై కాకినాడలో సాంబమూర్తి నగర్ రెవెన్యూ కాలనీ రోడ్ బిఆర్ భవన్లో డిసెంబర్ 12న శుక్రవారం ఉదయం జరిగే సదస్సును జయప్రదం చేయాలని, ఈ సదస్సుకు తాపీ మేస్త్రీలు, ఎలక్ట్రీషన్లు, పెయింటర్లు, ప్లంబింగ్, వడ్రంగి తదితర రంగాల కార్మికులు హాజరు అవ్వాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పిలుపు నిచ్చారు. బుధవారం ఉదయం కాకినాడలో నిర్మాణ రంగ కార్మికుల అడ్డాల వద్ద సదస్సు కరపత్రాలు పంపిణీ చేసి విస్తృతంగా వీర్ కమల్ సెంటర్, కరణం గారి సెంటర్, కొండయ్యపాలెం, దుర్గా నగర్, గుడారి గుంట, అయోధ్య నగర్, దుమ్ములపేట, గ్లాస్ హౌస్ సెంటర్, జై రామారావు పేట తదితర ప్రాంతాల కార్మికుల అడ్డాల వద్ద సదస్సు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు. దీనికి ముఖ్య అతిథిగా ఏపీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజర య్యారు. ప్రసాద్ ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మి కులకు పెండింగ్ క్లెయిమ్స్ 110 కోట్లు నిధులు ఉన్నా యని, ఉమ్మడి తూర్పుగోదా వరి జిల్లాలోనే సుమారు ఐదు కోట్ల రూపాయలు కార్మికుల పైగా క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్నా యని, భవన నిర్మాణ కార్మికులకు క్లెయిమ్స్ నిధులు మంజూరు చేయకుండా స్కిల్ డెవలప్మెంట్ పేరుతో 70 కోట్లు నిధులు కేటాయిస్తున్నారని, ఎన్ని కోట్లు నిధులు కేటాయించిన స్థానికులకు పనులు కల్పించకుండా ఇతర రాష్ట్రాల వారికే పనులు కల్పిస్తున్నారని పాకాల అమలు చేయడంలో పాలకులు విఫలం చెందుతున్నారని ఆయన అన్నారు. వాడ దాటకముందు వాడ మల్లన్న వాడ దాటిన తర్వాత బోడి మల్లన్న అనే చందంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల రాకముందు భవన నిర్మాణ కార్మికులకు హామీ ఇచ్చింది, భవన నిర్మాణ కార్మికులకు ఓట్లతో గద్దెనెక్కి మాట మార్చుతున్నారని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కార్మిక శాఖ మంత్రికి ఎన్నిసార్లు వినతి పత్రాలు అందజేసిన ప్రతిఫలం లేదని, కార్మిక శాఖ మంత్రికి ఎన్నిసార్లు ఈ సమస్యలపై మెమోరాండాలు సమర్పించినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదని... ఎన్ని నిర్వహించిన ప్రయోజనం లేదని, ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధం కావాలని, పండగ లోపు భవన నిర్మాణ కార్మికులకు పథకాలు అమలుపై ప్రభుత్వం తీపి కబురు తెలియజేయాలని, లేదంటే పండగ తర్వాత భవన నిర్మాణ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో కలిసి వచ్చిన సంఘాలన్నిటిని కలుపుకుని పథకాల అమలు చేసే వరకు ఉద్యమిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నమ్మి బాలకృష్ణ, సత్యనారాయణ, వినోద్ కుమార్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం రెవెన్యూ, పోలీసు సబ్ డివిజన్లు యథాతథం

### మంత్రి సుభాష్‌కు సీఎం చంద్రబాబు హామీ



విశాలాంధ్ర - రామచంద్రపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అధికారి కార్యాలయం (డీఎస్పీ ఆఫీస్) ఎట్టి పరిస్థితిలో యధాతథంగా రామచంద్రపురం కేంద్రంగా కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు హామీ ఇచ్చారు. బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గంలో ఉన్న పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం రెవెన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తానని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని, యధావిధిగా అక్కడే పరిపాలన కొనసాగుతుందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం రైతాంగం సమస్యలపై మాట్లాడుతూ రైతుల అభీష్టం మేరకు ధాన్యం సేకరణ, కొనుగోలు 50 కిలోమీటర్ల వరకు అవకాశం కల్పించామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు రైస్ మిల్లర్లు అందరికీ అధికార యంత్రాంగం ద్వారా ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తక్షణమే నిర్మించండి

- క్యాన్సర్ డే సెంటర్ మంజూరైనా.. నిర్మించలేదు
- లోక్‌సభలో అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి

విశాలాంధ్ర - అమలాపురం : కోనసీమలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తక్షణమే నిర్మించాలి. అత్యవసర ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి. మంజూరైన క్యాన్సర్ డే సెంటర్ నిర్మాణం త్వరగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి డిమాండ్ చేశారు. 377 ద్వారా లోకసభలో ఎంపీ హరీష్ బాలయోగి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తక్షణమే నిర్మించాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి 377 ద్వారా లోకసభలో కోరారు. జిల్లాలో అత్యవసర ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు లోపించడం వల్ల గ్రామీణ, వివిత్త ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో వైద్యపరమైన సమస్యలపై దృష్టి సారించి జిల్లాలో నెలకొన్న ఆరోగ్య పరిస్థితిపై తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఆసుపత్రి లేకపోవడంతో అత్యవసర చికిత్స కోసం పక్క జిల్లాలపై ఆధారపడుతున్నారన్నారు. 17 లక్షలకు పైగా జనాభాకు కేవలం తొమ్మిది సామాజిక ఆరోగ్య కేంద్రాలు మాత్రమే సేవలు అందిస్తున్నాయని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్లు అందుబాటులో లేకపోవడం వల్ల మాతా శిశు సంరక్షణ సేవలు అందించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. కేన్సర్ డే సెంటర్ మంజూరైనప్పటికీ దాని నిర్మాణం ఇప్పటివరకు మొదలు కాలేదని అన్నారు. కేన్సర్ రోగులు స్థానికంగా చికిత్స పొందలేక ఇబ్బందులు పడటంతో పాటు చికిత్స కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. మంజూరైన డే కేర్ కేన్సర్ సెంటర్ ను యుద్ధ ప్రాతిపదికన కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే మిగిలిన అన్ని సౌకర్యాలను, లోపాలను సరిదిద్ది కోనసీమ జిల్లా ప్రజలకు నాణ్యమైన సకాలంలో ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ హరీష్ బాలయోగి కోరారు.

## అన్నిటికంటే మానవ హక్కులు ముఖ్యమైనవి

విశాలాంధ్ర - రాజోలు : ప్రపంచంలో అన్ని హక్కుల కంటే మానవ హక్కులు ముఖ్యమైనవని రాజోలు సీనియర్ సివిల్ జడ్జి ప్రమీల రాణి అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి సాయిబాబు అధ్యక్షతన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. జడ్జి ప్రమీల రాణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని హక్కుల కంటే మానవ హక్కులు చాలా ముఖ్యమైనవని ప్రతి ఒక్కరు మానవ హక్కులకు అర్థమైన మానవ హక్కులు ఎక్కడా కూడా విఘాతం కలగకూడదని అన్నారు. ప్రతి ఒక్కరికి స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని, చట్టం ముందు అందరూ సమానులే అని అన్నారు. మత స్వేచ్ఛహక్కు, విద్యాహక్కు, వాక్ స్వాతంత్ర్యపు హక్కు భావవ్యక్తీకరణ స్వేచ్ఛహక్కు, జీవించే ఇత్యాది తదితర హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మైలవరపు శ్రీదేవి, జెహెచ్ సాగర్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు దయాసాగర్, కె ఉమాశంకర్, బోస్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కనుగోలు ప్రక్రియ నూరు శాతం పారదర్శకం

- సజావుగా సాగేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలి
- జేసీ అపూర్వ భరత్

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో జరుగుతున్న ధాన్యం కనుగోలు ప్రక్రియ నూరు శాతం పారదర్శకంగా, సజావుగా సాగేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో జేసీ అపూర్వ భరత్..రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులతో ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు 1.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులనుండి కనుగోలు చేశామన్నారు. రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధర కు తమ పంటను అమ్ముకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులు నుంచి సేకరిస్తున్న ధాన్యానికి నిర్దిష్ట సమయంలో రైతులకు సొమ్ము పొందేలా ఎఫ్‌టిఓ (ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్)లను సకాలంలో జనరేట్ చేయాలని ఆదేశించారు. రైసుమిల్లుల వద్ద రద్దీ లేకుండా ట్రక్కులను ఎప్పటికప్పుడు ఖాళీ చేయించాలని జేసీ తెలిపారు. క్షేత్రస్థాయిలోని రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నూరు శాతం సజావుగా సాగేందుకు అధికారులు కృషి చేయాలని జేసీ అపూర్వ భరత్ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ విజయ్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవుల నాయక్, డీఎస్వో సత్యనారాయణ రాజు, వ్యవసాయ శాఖ ఏడీలు, అన్ని మండలాల ఏవోలు, సీఎస్‌డీటీలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ ఎదుట రైతుల నిరసన

విశాలాంధ్ర - అమలాపురం : రైతాంగ సమస్యలు పరిష్కారాని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ యార్డు వద్ద డిమాండ్ డే నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి మెమోరాండం ఇవ్వాలని ఇచ్చిన పిలుపులో భాగంగా అమలాపురం మార్కెట్ యార్డు వద్ద ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కుంపట్ల వరుణ్ బాబు నాయకత్వాన జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సత్తిబాబు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విద్యుత్ బిల్లు రద్దు చేయాలని, సీడ్ బిల్లు ముసాయిదాపై జాతీయ రైతు సం ఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, రైతు మార్కెట్ కమిటీలు, వ్యవసాయ రంగ నిపుణులతో చర్చించి వారి సలహాలు సూచనలు పరిగణనలోకి తీసుకుని బిల్లు పార్లమెంటులో పెట్టాలని సత్తిబాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె వరుణ బాబు మాట్లాడుతూ నిబంధనలు సడలించి రైతు ఉత్పత్తులు ముఖ్యంగా ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంటలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని, మార్కెట్ ధరల పడిపోయిన అరటి, బత్తాయి, నిమ్మ రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని, బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ, ఉద్యాన తదితర పథకాలు అమలు చేయాలని, మొంథా తుఫాన్, అధిక వర్షాలు, వరదలు వలన పంట నష్టపోయిన రైతులకు కౌలు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వెంటనే చెల్లించాలని, పంట కాలంలో సాగు చేసిన పంటలన్నిటికీ ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఒక పర్యాయం వ్యవసాయ రుణాలన్నీ మాఫీ చేయాలని, రైతు కూలీలను కూడా ఆదుకోవాలని, ఆత్మహత్యలు చేసుకున్న ప్రతి రైతు కౌలు రైతు కుటుంబాలకు 10 లక్షలు వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గత దిగుమతులపై గతంలో ఉన్న సుంకాలను పునరుద్ధరించాలని, దేశం నుండి ఎగుమతి చేసే వ్యవసాయ ఉత్పత్తులు పై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేయాలని కోరుతూ పదం బుధవారం ఏపీ రైతు సంఘం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూందని వివరించారు. రైతు సంఘం నాయకులు కుడిపూడి సత్యనారాయణ, కొన్నిశెట్టి బలి సత్తియ్య, యాళ్ల రామారావు, నాయకత్వం వహించారు. ఈదరపల్లి పార్టీ శాఖ కార్యదర్శి శ్రీపతి శ్రీను, కళాసి పార్టీ శాఖ కార్యదర్శి బి, జి శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రికు మార్కెట్ యార్డు అధికారి రమేష్‌కు మెమోరాండం అందజేసారు. తక్షణ సమయంలో సహకరించిన రైతులకు మిత్రులకు రైతు సంఘం తరపున కె వరుణ బాబు ధన్యవాదములు తెలిపారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ అంశాలపై సమీక్ష

విశాలాంధ్ర - అమలాపురం : ఢిల్లీలోని పార్లమెంట్ సి బ్లాక్‌లో జరిగిన కార్మిక, జౌళి మరియు నైపుణ్యాభివృద్ధి పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ అధికారులతో మూడు ముఖ్య అంశాలపై సమీక్ష నిర్వహించారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పనితీరు, విదేశీ ఉపాధి కోసం సిద్ధమవుతున్న వలస కార్మికులకు అందిస్తున్న నైపుణ్య మరియు భాషా శిక్షణ, అలాగే ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన పురోగతి గురించి చర్చించినట్లు తెలిపారు. యువతకు అందుబాటులో ఉండే అవకాశాలను, అలాగే విదేశాలకు వెళ్లే భారత కార్మికులు ఆధారపడే సహాయ వ్యవస్థలను ప్రత్యక్షంగా ప్రభావితం చేసే కీలకమైనవని, శిక్షణ కేంద్రాలపై మరింత బలమైన పర్యవేక్షణ, వలస కార్మికులకు మెరుగైన భాషా నైపుణ్యాలు వంటి సహాయం, అలాగే శిక్షణతో ఉద్యోగాలు, జీవనోపాధికి దారితీసేలా పిఎంకెవివై 4.0ను మరింత స్పష్టంగా, సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని సభ్యులు ప్రస్తావించారన్నారు. అదే విధంగా, కార్మిక ఉపాధి, జౌళి మరియు స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖల 2025-26 ఆర్థిక సంవత్సర డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై సిద్ధం చేసిన 'డ్రాఫ్ట్ యాక్షన్ టేకెన్ రిపోర్ట్'ను కూడా కమిటీ పరిశీలించి ఆమోదించిందని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## హిందూ సమ్మేళనం కరపత్ర ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఐ పోలవరం : ఐ పోలవరం హైస్కూల్ సెంటర్లో బుధవారం ఉదయం ముమ్మిడివరం ఖండ సంఘ చాలక్ ఆధ్వర్యంలో, ఈనెల 14వ తేదీన ఆదివారం 2 గంటలకు మధ్యాహ్నం జరిగే హిందూ సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సాగి శ్రీనివాసరావు (బాపిరాజు)మాట్లాడుతూ, ఆర్ ఎస్ ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళ నము నిర్వహించారు. సమాజంలో హిందువులను చైతన్య పరచడం హిందూ ధర్మం విశిష్టతను తెలియజేస్తారు. ప్రతి గ్రామం నుండి మహిళలు బంధువు లందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాయుడిగొడ్డి రామ (బ్రహ్మాండరావు (చిట్టిబాబు), సోమిచెట్టి సన్యాసిరావు (రాంబాబు), బొంతు వంశీ, విత్తనాల శ్రీనివాసరావు పేరాబత్తుల రామకృష్ణారావు, ఏలూరి రాంబాబు, సమరసత సేవా ఫౌండేషన్ ముమ్మిడివరం ఖండర్య ప్రచారక్, బొంతు కనకారావు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయానికి అడుగులు

### -నానో యూరియా డ్రోన్ ప్రదర్శన

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలంలోని ఆత్రేయపురం గ్రామంలో ఐఎఫ్‌ఎఫ్‌సిఓ కంపెనీ ఆధ్వర్యంలో నానో యూరియా, డీఏపి వినియోగంపై రైతులకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక డ్రోన్ స్ప్రేయింగ్ ప్రదర్శన నిర్వహించారు. నూతన పద్ధ తులతో పిచికారీ చేయడం ద్వారా ఎరువుల వినియోగం తగ్గి దిగుబడి పెరుగు తుందనే అంశాన్ని నిపుణులు వివ రించారు. ఈకార్యక్రమంలో వ్యవ సాయ శాఖ ఏడీఏ ఎలి రామా రావు, వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవా లయం ఛైర్మన్ ముదునూరి వెం కటరాజు, ఆత్రేయపురం ఏఓ బత్తుల రామ్మ, ఆత్రేయపురం గ్రామా ఛైర్మన్ ముదునూరి రామ భద్ర రాజు, సంఘమిత్ర, కెఎస్ డి అన్నపూర్ణ, తదితర వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్నాడ ఆత్మీయ పలకరింపు

విశాలాంధ్ర - ఐ పోలవరం : ముమ్మిడివరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పొన్నాడ సతీష్ కుమార్ మండలంలోని కొమరగిరి మాజీ సర్పంచ్ షేక్ శ్రీను కుటుంబాన్ని పరామర్శించారు. బుధవారం కొమరగిరి మాజీ సర్పంచ్ మరియు వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ శ్రీను మాతృమూర్తి షేక్ పెదపార్వతి సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం, స్థానిక ఎంపిటిసి సభ్యులు, శ్రీను ధర్మపత్ని షేక్ చద్మావతి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సిఇసి సభ్యులు పితాని బాలకృష్ణ, ఐ పోలవరం మండలం పార్టీ అధ్యక్షులు పిన్నమరాజు (శ్రీనివాసరాజు (పెద్దన్నయ్య), రెడ్ క్రాస్ అధ్యక్షులు ధిల్లి నారాయణ, నియోజకవర్గ ఎస్సి సెల్ నాయకులు మోకా రవి కుమార్, కాట్రేనికోన జెడ్పిటిసి నేల కిషోర్, రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు పెయ్యల చిట్టిబాబు, కాట్రేనికోన మండల పార్టీ అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి, ఏలూరి ఆదినారాయణ, సుంకర నాగ బాబు, విధి వంశీ పవన్, ఇందుకూరి రంగరాజు, మట్ట గంగబీరయ్య పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, Kosuri China Satyanarayana Raju S/o Kosuri Ram Murthy Raju, Resident Address: 6-3, Satya Sai Juniar College Road, Near Panchayathi Water Tank, Ravulapalem, Dr.B.R.Ambedkar Konaseema District, AP-533238. I have Changed My Name From Kosuri Satya Narayana Raju (Old Name) to Kosuri China Satyanarayana Raju (New Name). Hence After All My Documents And Correspondence Will Be Continue With My New Name Kosuri China Satyanarayana Raju.

## ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి ఆచరణీయం

**విశాలాంధ్ర- ఉంగుటూరు :** ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన ఏసు క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి ఆచరణీయమని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఉంగుటూరు మండలం నాచుగుంట శివారు కొత్తగూడెం గ్రామంలో ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గ్రాండ్ పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం సభను ఉద్దేశించి ధర్మరాజు మాట్లాడుతూ ప్రేమ, సేవ, త్యాగానికి ప్రతీకగా నిలిచిన ప్రభువైన యేసు క్రీస్తు గొప్పతనం గురించి ప్రస్తావిస్తూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ డాక్టర్ ఎ.విజయ్ కుమార్ గ్రామ జనసేన, టీడీపీ, బీజేపీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, ఫాస్టర్స్ కుటుంబ సభ్యులు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం విరమించుకోవాలి

**విశాలాంధ్ర-చింతలపూడి:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు అన్నారు. ఏలూరు జిల్లా చింతలపూడిలో జరిగిన కోటి సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదవాడికి వైద్య విద్య అందాలనే సదుద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలను తీసుకువచ్చారని అన్నారు. పేదవారు విద్య పరంగా అభివృద్ధి చెందటం ఇష్టంలేని కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను వ్యక్తులకు అప్పచెప్పి విద్యను దూరం చేసే యోచనలో ఉందని, దానిని వెంటనే విరమించుకోవాలని అన్నారు. అనంతరం నగరంలో శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రొమ్ము,గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన సదస్సు

**విశాలాంధ్ర - పాలకోడేరు :** భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ పాలకోడేరు మండలం పెన్నాడ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో స్త్రీలకు సంబంధించి రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పదాల చారిటబుల్ ట్రస్ట్ పశ్చిమగోదావరి జిల్లా కోఆర్డినేటర్ ఆకుల మౌనిక విద్యార్థులకు, స్త్రీలకు రుతుస్రావ సమయంలో పాటించవలసిన పరిశుభ్రత, వ్యాక్సినేషన్, పరీక్షలు, పౌష్టికాహారం తదితర అంశాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏ.బి. ఎస్. ఆర్.మనోహర్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. మంగతాయారు, మహిళా సాధికారిక విభాగ సమన్వయకర్త కే.రాగిణి, డీన్ డాక్టర్ కురెళ్ళ భాస్కరరావు, వైస్ ప్రిన్సిపల్ ఎస్. మురళీకృష్ణ, ఎంబీఏ విభాగాధిపతి సిహెచ్.రోహిణి, ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత్-నేపాల్ దివ్యాంగుల టి-20 సిరీస్ అంపైర్ గా సింగ్ ఎంపిక

**విశాలాంధ్ర- ఏలూరు :** ఝార్ఖండ్ రాజధాని రాంచీలో ఈ నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు భారత్ నేపాల్ మధ్య జరిగే 3వ టి-20 అంతర్జాతీయ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్‌కు ఏలూరులోని శ్రీరామ్ నగర్ 9వ రోడ్డు ప్రాంతంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.నాగేంద్ర సింగ్ ను క్రికెట్ మ్యాచ్ నిర్వహణ "అంపైర్"గా ఎంపిక చేసినట్లు దివ్యాంగుల క్రికెట్ బోర్డు ప్రధాన కార్యదర్శి హారోన్ రషీద్ తెలిపారు. ఒకవైపు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూనే మరోవైపు క్రికెట్ పై ఉన్న మక్కువతో అంచెలంచెలుగా ఎదిగి అంతర్జాతీయ స్థాయిలో జరిగే అనేక దివ్యాంగ క్రికెట్ పోటీలకు అంపైర్‌గా నియామకం కావడం పట్ల నాగేంద్ర సింగ్ ను పలువురు అభినందించారు.

## ముగిసిన కోటి సంతకాల సేకరణ

**విశాలాంధ్ర-కాళ్ల :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం దిగ్విజ యంగా ముగిసిందని ఉండి

నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి ఇంచార్జ్ పివిఎల్ నరసింహారావు అన్నారు. కోటి సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి తేవాలని సదుద్దేశంతో 17 కాలేజీలను జగన్ మోహన్ రెడ్డి తె స్తే వాటిని పిపిపి పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు దారాధత్తం చేయాలని ప్రభుత్వం చూస్తుందని దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. అనంతరం పార్టీ నాయ కులు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్ సి ఆర్ రెడ్డి జయంతి

**విశాలాంధ్ర -భీమవరం:** సర్ కట్టమంచి రామలింగారెడ్డి జయంతిని శాఖ గ్రంథాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరేగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ ట్రెజరీస్ సీనియర్ అకౌంటెంట్ వి.సాయి బాలాజీ మాట్లాడుతూ ఆయన గొప్ప విద్యావేత్త, రాజకీయవేత్త, రచయిత, కవి, సాహిత్య విమర్శకుడని కొనియాడారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపనలో కీలక పాత్ర పోషించి, తొలి వైస్-ఛాన్సలర్‌గా విశిష్ట సేవలు అందించారని గుర్తు చేశారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎస్.వెంకటేశ్వర రావు, సిబ్బంది, రీడర్స్ పాల్గొన్నారు.

## పేదల జీవన ప్రమాణస్థాయి పెంచేందుకు కృషి

**విశాలాంధ్ర - ఏలూరు:** పట్టణ పేదల జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు.స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం మెప్మా 2024-25 వార్షిక సంచికను కలెక్టర్ విడుదల చేశారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలోని నిరుపేదల జీవనప్రమాణాలను మెరుగుపరిచేందుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ముఖ్యంగా మహిళల ఆర్థిక సాధికారత కొరకు కృషి చేస్తున్నదన్నారు.ఒక కుటుంబం -ఒక వ్యాపారవేత్త అనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పట్టణ మహిళల కు ఆర్థిక సహకారం,శిక్షణ,నైపుణ్యాల అభివ ృద్ధి ద్వారా సుస్థిర జీవనోపాధులను ఏర్పాటు చేయడం లో టెక్నాలజీ ను జోడించి వినూత్న రీతిలో వివిధ అవకాశాలను కల్పిస్తుందన్నారు. మహిళలు,నిరుపేదలు ప్రభుత్వం అందించే కార్యక్రమాలను సద్వినియోగంచేసుకుని ఆర్థికాభివ ృద్ధి సాధించాలన్నారు.ఈ కార్యక్ర మంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.మాధవి, జీవనోపాధుల జిల్లా సమన్వయ కర్త మహాలక్ష్మి,సంస్థాగత నిపుణులు యం.రమేష్, ప్రభ ృతులు పాల్గొన్నారు.

## డాక్టర్ కట్టమంచి జయంతి

**విశాలాంధ్ర-ఏలూరు:** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సి.ఆర్.రెడ్డిగా ప్రసిద్ధులైన డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి "145 వ" జయంతిని (ప్రతిభావంతుడైన సాహితీవేత్త ,విద్యావేత్త, పండి తుడు, వక్త,రచయిత, ఆదర్శవాది, రాజనీతిజ్ఞుడు) బుధవారం నిర్వహించినట్లు జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉపగ్రంధ పాలకులు ఎ.నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కట్టమంచి రామలింగారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టమంచి రామలింగారెడ్డి చిత్తూరు జిల్లాలో జన్మించారని,ఆయన చదువులో ఎప్పుడు మొదటి క్లాసులో ఉత్తీర్ణత సాధించే వారని, ఆయన మంచి రచయిత అని, తెలుగులో ముసలమ్మ మరణం అనే కావ్యాన్ని, భారత అర్థశాస్త్రం, వేమన,కవిత్వ తత్వం,అనే రచనలు రచించారని, ఆంగ్లంలో కూడాఎన్నోరచనలు రచించారన్నారు.శాసనసభ్యులుగా కూడా చేశారని,ఆయన పేరు మీద ఏలూరు పట్టణంలో సర్ సి.ఆర్.రెడ్డి పాఠశాల,కళాశాల,విద్యాసంస్థలు ఏర్పాటు చేశారని తెలుపుతూ అలాంటి మహోన్నతమైన వ్యక్తిని స్మరించుకుంటూ ఆయన జయంతిని ఏలూరు జిల్లాకేంద్ర గ్రంథాలయంలో జరుపుకోవడం గొప్ప అదృష్టంగా భావించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకేంద్ర గ్రంథాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## 12 నుంచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు

**విశాలాంధ్ర -వీరవాసరం:** స్థానిక మద్దాల రామకృష్ణమ్మ జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాలబాలికల అంతర్ జిల్లాల సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ అధ్యక్షులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జుత్తిగ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి 13 జిల్లాల బాలబాలికల జట్ల నుండి సుమారు 416 మంది క్రీడాకారులు 52 మంది కోచ్ మేనేజర్లు పాల్గొంటారని, వీరందరికీ భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు డి.సునీత, పిఎస్ఎన్ మల్లేశ్వరరావు తెలిపారు.

## విద్యార్థుల లక్ష్యం ఎంపికే భవిష్యత్తుకు మార్గం

**విశాలాంధ్ర -కైకలూరు:** జీవన గమనంలో అనునిత్యం ఎదురయ్యే సమస్యలను పరిష్కరించే సమయస్ఫూర్తి, మెళకువలు విద్యార్థి దశ నుండి అలవర్చుకోవాలని ఉమ్మడి క ృష్ణాజిల్లా మానవతా కెరియర్ గైడెన్స్ చైర్మన్ ప్రొఫెసర్ సూదా వత్తుల విజయ్ కుమార్ అన్నారు. కైకలూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు గుర్రం శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో తామరకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టూరి చంద్రశేఖర్ అధ్యక్షతన 9వ 10 వ తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తు పట్ల అవగాహన సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పదో తరగతిలో ఉత్తీర్ణత అంతరం ఉన్నత విద్య, వ ృత్తి, వ్యాపార, పరిశ్రమలు, స్టార్టప్‌లు ఎంచుకుని ఏ మార్గం ఏవిధంగా ఉపయోగపడతాయో ఉదాహరణలతో వాటిని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో తామరకొల్లు గ్రామ ప్రముఖులు ఢిల్లీ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, కైకలూరు మానవతా స్వఛ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు దూలం వాసవి, కోశాధికారి తులాల మోహన్, డైరెక్టర్ తలారి గోపాల క ృష్ణ, ఇమ్మడి విట్టల్, చిట్టి బొమ్మల కనకదుర్గ, బి. శ్యామలరావు, ఎస్‌వి సిద్ధార్థ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోల్‌రాజ్ కాలువ గట్టుపై అక్రమణలు

**విశాలాంధ్ర-మండవల్లి:** మండలంలోని వందలాది గ్రామాలకు తాగునీటిని అందిస్తున్న పోల్‌రాజ్ కాలువ గట్టుపై ఇష్టారాజ్యంగా కోడి మాంసం దుకాణాలు,క్షౌరశాల షాపులు ఏర్పాటు చేస్తున్నా పట్టించుకున్న నాధులే కరువయ్యారు.కోడి వ్యర్థాలు, ఈకలు, క్షౌరశాలల నుంచి వచ్చిన జుట్టును నేరుగా కాలువలో వేస్తూ తాగునీటిని కలుషితం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో వేలాదిమంది ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్రమణ దుకాణాలపై చర్యలు తీసుకోవాల్సిన పంచాయతీ, జలవనరుల శాఖల అధికారులు మాత్రం అటువైపు చూడకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా గ్రామస్థులు విమర్శిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.ఈ విషయంపై నీటిపారుదల శాఖ ఏఈ సత్యనారాయణను వివరణ కోరగా,కాలువ బారున ఉన్న మాంసం దుకాణాలు, క్షౌరశాలలను తొలగించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మినుము పంటపై రైతులకు అవగాహన

**విశాలాంధ్ర-మండవల్లి:** గన్నవరం ఆర్బీకేలో బుధవారం మినుము పంట యాజమాన్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు.మండవల్లి ఏడీఏ జి. వెంకటమణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏలూరు డిఏటిసి కోఆర్డినేటర్ డా. కె. ఫణికుమార్, శాస్త్రవేత్త ఎన్. నాగేంద్రబాబు, ఏలూరు డి ఆర్ సి వ్యవసాయ అధికారి ఉషా పాల్గొని పంటలో కలుపు, తెగుళ్లు, శత్రుపురుగుల నియంత్రణపై మార్గదర్శకాలు ఇచ్చారు.విత్తిన రోజున పెండిమెథాలిన్ ఒక లీటరు, 15%-%20 రోజులకు క్విజాలోఫాప్ 400 మి.లీ లేదా ఫెనాక్సీప్రాప్ 200 - 250 మి.లీ, గడ్డి, వెడల్పాటి కలుపుల నివారణకు ఇమజితాఫిర్ 250 మి.లీ పిచికారీ చేయాలని సూచించారు. పల్లాకు తెగుళ్ల ప్రతిరోధానికి ఎల్బీజీ 884, 904, 932 రకాలను సూచించారు. తెల్లదోమ నివారణకు పసుపు అట్టలు, ఎసిఫేట్ 300 గ్రా లేదా అసిటామిప్రిడ్ 40 మి.లీ, చిత్తపురుగులకు క్లోర్పైరిఫోస్ 500 మి.లీ పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జి. శ్రీనివాసరావు, కునపరెడ్డి బాలకోటేశ్వరరావు, సర్పంచ్ కాగిత సూర్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు రవీంద్ర, సాయి తనూజ పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

**విశాలాంధ్ర -భీమవరం టౌన్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సేకరించిన సంతకాల పత్రాలను బుధవారం పెద అమిరంలోని వైఎస్సార్ సిపి జిల్లా కార్యాలయానికి తరలించారు. భీమవరం మండలం రాయలంలోని పార్టీ కార్యాలయం నుంచి పత్రాలను బాక్స్ లతో పెద అమిరంలోని కార్యాలయానికి ర్యాలీగా తీసుకుని వెళ్లారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో శ్రీకారం చుట్టారన్నారు. ఆయనకు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న అక్కసుతో ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. పార్టీ భీమవరం ఇన్ ఛార్జ్ చినిమిల్లి వెంకట్రాయుడు మాట్లాడుతూ భీమవరంలో సుమారు 55 వేల నుంచి 60 వరకు సంతకాలను సేకరించామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గాదిరాజు రామరాజు, ఉండి ఇన్ ఛార్జ్ పీవీఎల్ నరసింహరాజు, చిగురుపాటి సందీప్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థిని గర్భదారణ ఘటనపై సమగ్ర విచారణ

**విశాలాంధ్ర - జీలుగుమిల్లి :** పదవ తరగతి విద్యార్థిని గర్భధారణ ఘటనపై సమగ్ర విచారణ చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఏపీ ఎస్టి కమిషనర్ నెంబర్ కాకి లక్ష్మి అన్నారు. బుధవారం అంకన్నగూడెం గిరిజన ఆశ్రమ బాలికల వసతిగృహాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థుల వసతి సౌకర్యాలు, భద్రత చర్యలు, బోధన నాణ్యత పై విస్త ృతంగా పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు .చదువుల ఒత్తిడి, ఆహార నాణ్యత, ఆరోగ్య సేవలు కౌన్సిలింగ్ సపోర్ట్ వంటి అంశాలపై విద్యార్థులు చెప్పిన విషయాలను నమోదు చేశారు. పాఠశాలలో భద్రత చర్యలను మరింత కఠిన తరం చేయాలని అన్నారు. అమ్మాయిలకు ప్రత్యేక కౌన్సిలర్ నియామకం చేపట్టాలని సూచించారు. హాస్టల్ వార్డెన్ పర్యవేక్షణ బలోపేతం చేయాలని అన్నారు. గర్భధారణ దాల్చిన విద్యార్థినిని అత్యంత సున్నితంగా ,చట్టపరమైన మార్గాల్లో పరిశీలించాలని అన్నారు.

## నాణ్యమైన కోకో గింజల ఉత్పత్తికి ప్రభుత్వ ప్రోత్సాహాలు

### ఉద్యానవన శాఖ డిడి షాజా నాయక్

**విశాలాంధ్ర -ఏలూరు:** ఏలూరు జిల్లాలో కోకో పంట సాగును ప్రోత్సహించి, రైతులకు అధిక నాణ్యత కలిగిన కోకో గింజలను పొందటానికి,నాణ్యమైన ఉత్పత్తుల తయారీకి అవకాశం కల్పించే ఉద్దేశంతో ఉద్యాన శాఖ కోకో మినిమల్ ప్రాసెసింగ్ యూనిట్లను 35% సబ్సిడీతో 2025-26 అమలు చేయబడుతున్నట్లు జిల్లా ఉద్యాన అధికారి కె. సాజా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఏలూరు జిల్లాలో కోకో పంట 44,131 ఎకరాలలో సాగు చేయబడుతున్నదని,ఈ పథకం ద్వారా కోకో గింజల శుభ్రపరచడం,పులియబెట్టుట,ఎండబెట్టుట వంటి ప్రాథమిక ప్రాసెసింగ్ కోసం అవసరమయ్యే ప్లాస్టిక్ క్రేట్లు, పాలీషీట్లు,చెక్క బాక్సులు, చెక్క ప్లాటార్మ్‌లను మధ్యతరగతి,చిన్న సన్నకారు రైతులకు,ఇతర రైతులకు,ఉత్పత్తిదారుల సంస్థలకు మొత్తం యూనిట్ ఖర్చులో 35% రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు కోకో మినిమల్ ప్రాసెసింగ్ యూనిట్ కోసం అవసరమయ్యే క్రింది సామగ్రిపై మొత్తం ఖర్చులో 35% వరకు సబ్సిడీ పొందవచ్చన్నారు.దరఖాస్తు నమూనా ఇతర సమాచారం కోసం దగ్గలోని రైతు సేవా కేంద్రాలలోని ఉద్యాన సహాయకులను సంప్రతించవచ్చన్నారు. ఇతర సమాచారం వివరముల కొరకు జిల్లా ఉద్యాన సహాయ సందాలకులు, ఏలూరు జిల్లా ఫోన్ నెం 7995086873, ఉద్యాన అధికారి (సాంకేతిక) 8977918660 వారిని సంప్రదించవలసినదిగా షాజా నాయక్ తెలియజేసారు.

## డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి చర్యలు

**విశాలాంధ్ర - నరసాపురం:** డంపింగ్ యార్డు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. పట్టణంలోని పలు వార్డులలో బుధవారం పర్యటించి పారిశుధ్యంపై ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులను వేగవంతంగా చేపట్టాలని పారిశుద్ధ్య కార్మికులకు ఆయన సూచించారు. వార్డుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ప్రజలు తమ నివాసాలను ఎంత శుభ్రంగా ఉంచుకుంటారో, చుట్టుపక్కల పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై చెత్త వేయవద్దని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారానికి ప్రజలు, ప్రతిపక్షాలు సహకరించి, నియోజకవర్గ అభివ ృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, గంటా కృష్ణ, పోలిశెట్టి నళిని, కొప్పడ క ృష్ణవేణి, బొమ్మిడి కృష్ణమూర్తి కుమారి, తోట అరుణ ,పోలిశెట్టి సాంబ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక ప్రగతితో ముందుకు సాగాలి

### రిటైర్డ్ ఐజి వి.సత్యనారాయణ

**విశాలాంధ్ర -భీమవరం:** దేశంలో ప్రతి ఒక్కరూ మానవత్వపు విలువలు కాపాడుతూ సాంకేతిక ప్రగతితో ముందుకు సాగాలని రిటైర్డ్ ఐజి (ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) వి.సత్యనారాయణ పేర్కొన్నారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ డే -2025ను పురస్కరించుకొని కళాశాలలోని బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ (బి సి డి ఈ) ఉన్నత భారత్ అభియాన్, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. బిసిడిఈ కన్వీనర్ డాక్టర్ కే ఎం గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐజి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా దేశంలో సాంకేతిక ప్రగతి ఏ విధంగా జరుగుతుంది ప్రపంచ దేశాల్లో ఏవిధంగా సాగుతుంది ప్రగతి ఏ విధంగా జరుగుతుంది, ఇరిగేషన్, ఎలక్ట్రికల్, విద్యుత్ రంగాలలో ప్రగతి ఏ ఏ విధంగా ముందుకు వెళుతుంది వంటి పరిశోధనాత్మక ఆలోచనలతో చదువు సాగితే ఆ విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించడమే కాకుండా విద్య విలువలు, మానవీయ విలువలు అధ్యయనం చేయగలరని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు, బి సి డి ఈ కోఆర్డినేటర్ డాక్టర్ కెఎం గణేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి

### ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ధర్మరాజు

**విశాలాంధ్ర - గణపవరం:** గణపవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్య బ ృందం ద్వారా గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గ్రామీణ పరిసర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, ముందస్తు పరీక్షల అవసరం, జాగ్రత్తలపై వైద్య నిపుణులు అందించిన అవగాహన కార్యక్రమాన్ని ప్రశంసించారు. వైద్యశిబిరంలో పాల్గొన్న ప్రజలకు పూర్తిగా ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించబడిన విషయాన్ని ఆయన ప్రత్యేకంగా తెలిపారు. ఈ శిబిరంలో 228 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈపూరి సత్యనారాయణ, వెల్లంకి సరేష్ కుమార్, కిలారి రవి రవిబాబు, రావూరి నాగరాజు, కె ఎస్ ఎన్ మూర్తి కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల కుమారి, తోట శ్రీను, పాల్గొన్నారు. ఈ నిర్వహణకు గణపవరం గ్రామానికి చెందిన దాత కొనిశెట్టి గణేష్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేశారు.

## ప్రతి వ్యక్తి హక్కులను గౌరవించాలి

**విశాలాంధ్ర - గణపవరం:** గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం చరిత్ర శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కు దినోత్సవం గా ప్రకటించిందని అప్పట్నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి వ్యక్తికి ఉన్న హక్కులను గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.స్వరూపారాణి, చరిత్ర అధ్యాపకులు పి. భాస్కరరావు, కె. వి. గణేష్ కుమార్, సిహెచ్ రాజాబాబు, కె. గిరిబాబు, పివి.రమేష్ బాబు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## యూనివర్సిటీ సెలక్షన్స్‌కు ఎంపికైన ఎస్ కె ఎస్ డి విద్యార్థినులు

**విశాలాంధ్ర- తణుకు:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉమెన్ క్రికెట్ కు యూనివర్సిటీ సెలక్షన్స్ కు తమ కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారని ఎస్ కే ఎస్ డి మహిళా కళాశాల యూజీ అండ్ పీజీ ప్రిన్సిపల్ కెప్టెన్ యు లక్ష్మీ సుందరి బాయ్ తెలిపారు. ఈనెల 3న భీమవరం డిఎన్ఆర్ కళాశాలలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉమెన్స్ క్రికెట్ ఇంటర్ కాలేజీ యూత్ యూనివర్సిటీ సెలెక్షన్స్ జరిగాయన్నారు. ఈ సెలక్షన్స్ లో తమ విద్యార్థినిలు బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ త ృతీయ సంవత్సరం చదువుతున్న బి రేవతి ,బిఎస్సి కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎం మౌనిక ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ తరపున జనవరి 12 నుండి 16వ తేదీ వరకు తమిళనాడులోని అన్నా యూనివర్సిటీలో సౌత్ జోన్ క్రికెట్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొన్నరని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులను కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి ,ఫిజికల్ డైరెక్టర్ ఎం. రత్నకుమారి ,ప్రిన్సిపల్ సుందరి, భాయ్ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## 13న మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం

**విశాలాంధ్ర-టి.నరసాపురం:** ఈ నెల 13వ తేదీన మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.మణి కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దారబోయిన లక్ష్మీ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరుగతుందన్నారు. ఈ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆయా శాఖల్లో ఇప్పటి వరకు సాధించిన ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆమె కోరారు.

## పల్స్ పోలియోపై సమావేశం

**విశాలాంధ్ర- పాలకోడేరు :** ఈనెల 21న రాష్ట్రవ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమం పై మండల స్థాయిలో పాలకోడేరు తహసిల్దార్ ఎన్. రఘు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా నిలపాలన్న ధ్యేయంతో ప్రభుత్వం ఈనెల 21న వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. దానికి అనుగుణంగా మండల స్థాయి అధికారులు అంతా నిర్విరామంగా పనిచేయవలసి ఉంటుందన్నారు. 0-5 సంవత్సరాల పిల్లలకు గ్రామాలలో పాఠశాలలు, గ్రామపంచాయతీలు, అంగన్వాడి సెంటర్లు, బస్టాపులలోను ఇతర జన సమూహం ప్రదేశాలలోను ఈ పోలియో చుక్కల కార్యక్రమం ఉంటుందని దానికి అనుగుణంగానే సంబంధిత అధికారులు కార్యాచరణ తీసుకోవాలన్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ గులాబ్ రాజకుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 0-5 సంవత్సరాల వయసుగల పిల్లలు 3,299 మంది ఉన్నారని, మండల వ్యాప్తంగా 32 బూత్లను ఏర్పాటు చేసినట్లు, 21వ తేదీన ఉదయం 7 గంటల సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కల కార్యక్రమం ఉంటుందన్నారు. 22, 23 తేదీలలో గడపగడపకు పోలియో చుక్కల కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వి. రెడ్డయ్య, సిహెచ్ఓ సత్యనారాయణ, ఎంఈఓ శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయం అభినందనీయం

**విశాలాంధ్ర - కలిదిండి:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు దాతలు చేస్తున్న సహాయం అభినందనీయమని హెచ్ఎం జి.వి రమణ అన్నారు. బుధవారం మండలంలోని తాడినాడ శ్రీ అల్లూరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన బందారు. వెంకట సురేష్ రూ 5 వేలు విలువచేసే 45 మంది విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందరరేగా హెచ్ఎం రమణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు దాతలు చేస్తున్న సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని 10వ తరగతిలో మంచి మార్కులతో పాసై తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కాపువరపు సింహాద్రి అప్పారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

**విశాలాంధ్ర -భీమవరం:** గొల్లవానితిప్ప జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఉన్నత విద్య యొక్క ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బుధవారం నిర్వహించారు. ఎడ్యుకేషన్ కౌన్సిలర్లు కె.శేఖర్ బాబు, కె.వేణుగోపాల్ ఉన్నత విద్య ఆవశ్యకత, వివిధ కోర్సులలో ఉన్న అవకాశాలను, మెరుగైన ఉపాధి తదతరాంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.ప్రవీణ్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో 43 వేల సంతకాలు సేకరణ

**విశాలాంధ్ర - నిడమర్రు:** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ పార్టీ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు నియోజకవర్గంలో 43 వేలు సంతకాలు సేకరణ చేసినట్లు రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ పిఎసి సభ్యులు ఉంగుటూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గ వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం నిడమర్రు మండలం బువ్వనపల్లిలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల సేకరణ బాక్స్ లను బుధవారం ఏలూరు పార్టీ ఆఫీస్ కు పంపేందుకు టాటా ఏసీ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో నాలుగు మండలాల వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.